PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 318 | విజయవాడ, సోమవారం 19 జూన్ 2023 | 8+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 19 June 2023 | Rs

19 నుంచి సిపిఎస్ ఉద్యోగుల కార్యాచరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈనెల 19 నుంచి 26వ తేదీ వరకు సిపిఎస్ ఉద్యోగులు కార్యాచరణను ప్రకటించారు. విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఎపిసిపిఎస్ఇఎ, ఎపిసిపిఎస్‌యుఎస్, ఎపిసిపిఎస్ఇ, ఎపి సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం నేతలు ఆదివారం సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో రెండు సిపిఎస్ సంఘాలుగా ఉన్న ఎపిసిపిఎస్ఇఎ, ఎపిసిపిఎస్‌యుఎస్ కలిసి ఐక్యంగా ఎపిసిపిఎస్ఇఎగా కొనసాగాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నాయి. అనంతరం రెండు సంఘాలు కలిసి ఉమ్మడిగా ఉద్యమ కార్యాచరణను ప్రకటించాయి. ఈనెల 19, 26 తేదీల్లో సిపిఎస్ ఉద్యోగులందరూ స్పందన కార్యక్రమంలో పాత పెన్షన్ అమలుకు వినతిపత్రాలు సమర్పించడం (ఉద్యోగుల రెఫరెండం మాదిరిగా), అదే విధంగా 19 నుంచి 26 వరకు 175 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని వినతి పత్రాలు అందజేయడం, జూలై 8న (రెండవ శనివారం) అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో ఎపిసిపిఎస్‌యుఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎమ్‌సి రామనరసింహ, కరిమి రాజేశ్వరరావు, సచివాలయ సిపిఎస్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట్ల రాజేష్, వెంకటేష్, ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు. అన్ని సంఘాల సయన్వయ కర్తగా బాజీపఠాన్ వ్యవహరించారు.

చిన్న పరిశ్రమలకు పెద్దపీట

- ఎంఎస్ఎంఇల్లో ఇంధన సామర్థ్యం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో చిన్న పరిశ్రమలకు పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి చెప్పారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ, ఇఇఎస్ఎల్ అధికారులతో ఆదివారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇంధన సామర్థ్య కార్యక్రమాలను అత్యంత అంకితభావంతో అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ముఖ్యంగా పరిశ్రమలు, గృహ రంగానికి నిరంతరం నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలనే సిఎం జగన్ ప్రాథమిక లక్ష్యం నెరవేరడానికి ఈ చొరవ దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రాన్ని కేంద్రంగా ఎంచుకుంటున్నారని చెప్పారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు, మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు ఎంఎస్ఎంఇలకు మద్దతు ఇవ్వడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. కరోనా సమయంలో ఎంఎస్ఎంఇలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రూ.1110 కోట్లతో రీస్టార్ట్ పాలసీ ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. ఇఇఎస్ఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విశాల్‌కపూర్ మాట్లాడుతూ వాతావరణ మార్పులను పరిష్కరించడంలో దోహదపడే ఇంధన సామర్థ్యానికి ఎపికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నూతన సాంకేతిక నైపుణ్యం ఉత్పాదకతను పెంచడానికి, విద్యుత్ బిల్లుల్లో పొదుపు సాధించడానికి దోహదపడుతుందని చెప్పారు.

టిడ్కో ఇళ్లపై సిఎం అబద్ధాలు

- టిడిపి ఎమ్మెల్సీ బిటి నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 8912 టిడ్కో ఇళ్లను నిర్మించి ఇచ్చినట్లు సిఎం జగన్ గుడివాడ సభలో చెప్పడం ప్రపంచమంత అబద్ధమని టిడిపి ఎమ్మెల్సీ బిటి నాయుడు విమర్శించారు. టిడ్కో ఇళ్లను అన్నిటిని తానే కట్టించానని ప్రమాణం చేసి జగన్ చెప్పగలరా అని ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

విద్యాశాఖలో ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల విలీనం

- ఎంఇవోలకు పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శి ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సచివాలయాల్లోని ఎడ్యుకేషన్ అసిస్టెంట్లను పూర్తిగా విద్యాశాఖలో విలీనం చేయాలని కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులను పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు మండల విద్య సహాయకులతో మండలాల వారీగా సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లను ఉపయోగించుకుని ఎంఇవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులను కలిసి విద్యార్థుల హాజరు, ప్రవర్తన, బూట్లు వేసుకోవడం వంటి వాటిపై అవగాహన కల్పించాలని తెలిపారు.

రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు : బిజెపి

ప్రజాశక్తి-తెనాలి, నరసరావుపేట

రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని బిజెపి జాతీయ కార్యదర్శి వై. సత్యకుమార్ విమర్శించారు. ఎంపి కుటుంబసభ్యులకే రక్షణ లేదని తెలిపారు. రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిన వైసిపిని ఇంటికి సాగనంపాలని ప్రజలను కోరారు. గుంటూరు జిల్లా తెనాలి, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో 'సేవ-సుపరిపాలన-పేదల సంక్షేమం' పేరుతో బహిరంగ సభలు నిర్వహించారు.

22నుంచి ఉద్యమ కార్యాచరణ

- కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి
- రాష్ట్ర సదస్సు నిర్ణయాలు

రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉన్న 2.95లక్షల మంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరుతూ ఎపి స్టేట్ గవర్నమెంట్, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్ జెఎసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా సదస్సు ఉద్యమ కార్యాచరణ షెడ్యూల్‌ను ఆదివారం ప్రకటించింది. విజయవాడ బందరు రోడ్డులోని ఎంబివికెలో ఆదివారం కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ జెఎసి రాష్ట్ర సదస్సు బి.కాంతారావు అధ్యక్షతన జరిగింది. ఈనెల 22న జగనన్నకు చెబుదాం టోల్ ఫ్రీ నెంబరు 1902కు ఫోన్లు చేయడం, 25న జిల్లా సదస్సులు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, జూలై 2న, మండల, పట్టణ సదస్సులు, 5న సిఎమ్‌కు ఇ-మెయిల్స్ పంపడం, 8న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హెచ్‌ఒడిలకు ఇ-మెయిల్స్ పంపడం, 15న మంత్రులు, ఎమ్మెల్యేలకు, 20న జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం, ఆగస్టు 5న నాయకుల నిరాహార దీక్షలు చేపట్టాలని ఆగస్టు 14న చలో విజయవాడ నిర్వహించాలని కూడా చేపట్టాలని సదస్సు నిర్ణయించింది. ఈ సందర్భంగా ఎపి స్టేట్ గవర్నమెంట్, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ జెఎసి గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2022 డిసెంబరు 31 నాటికి పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగికి మూడు నుంచి ఐదేళ్లు సర్వీసు పూర్తయిన వెంటనే రెగ్యులర్ చేసేలా నిర్దిష్ట ఉత్తర్వులివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్2 నాటికి ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్డ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్, వర్కర్స్ జెఎసి ఆహ్వానిస్తుందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యుత్తు, ఆర్‌టిసి, టూరిజం, హౌసింగ్ వంటి 26 ప్రభుత్వ రంగ సంస్థలు, మున్సిపల్, పంచాయితీ వంటి స్థానిక సంస్థలు, ప్రభుత్వ పథకాలు, యూనివర్శిటీలు, టిటిడి వంటి ధార్మిక సంస్థల్లో మూడు లక్షలకు పైగా ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. వీరితోపాటు అనేక సంస్థల్లో మూడు దశాబ్దాలుగా ఎన్ఎమ్ఆర్, డైలీవేజ్, కంటింజెంట్, టైమ్‌స్కేల్ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా ఏ నాటికైనా రెగ్యులర్ అవుతామనే ఆశతో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని ఎవి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతిపక్షనేత హోదాలో నేటి సిఎమ్ జగన్ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రప్రభుత్వం అందరినీ రెగ్యులరైజ్ చేస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్ 2 నాటికి ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న 6,667 మందినే రెగ్యులరైజ్ చేయాలన్న నిర్ణయం తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కొత్తగా వచ్చారని, ఏడాదే అయ్యిందంటూ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పడం సరికాదన్నారు. ఈ సదస్సులో తీర్మానాలను రాష్ట్ర వైస్ ఛైర్మన్ నూర్ మహమ్మద్ ప్రతిపాదించగా ఆయా డిమాండ్లను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో జెఎసి సెక్రటరీ జనరల్ ఎం. బాలకాశి, వైస్ ఛైర్మన్లు విజయ్‌కుమార్‌రాజు, విజయ్, నూర్‌మహమ్మద్, ప్రభుత్వరంగ సంస్థల అధ్యక్షులు ఆదినారాయణ, ఎస్ఎస్ఎ పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్ అధ్యక్షులు సిహెచ్ దేవేంద్రరావు, ఎస్‌డబ్ల్యుఎఫ్ నేత సుందరయ్య, యునైటెడ్ మెడికల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి వెంకటేశ్వర్లు, ఎపిఎస్‌జి కాంట్రాక్టు స్టాఫ్ నర్సెస్ యూనియన్ కార్యదర్శి సౌమ్యరేఖ, ఆఫ్కాస్ పవన్‌కుమార్, ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ గంగరాజు, ఎపిసాక్స్ చంద్రశేఖర్, ఎపిఐఐసి భాగ్యలక్ష్మి, యూనివర్శిటీ నాయకులు కెఎస్ కోటేశ్వరరావు, సంజీవ్, మంజునాథ్, గోపాల్, ఆర్‌టిసి నాయకులు విజయరాజు, ఆరోగ్యమిత్ర కంటింజెంట్, ఇఎస్ఐ అర్బన్ హెల్త్ రత్నరాజు, హెల్త్ అసిస్టెంట్స్ సుబ్బరామయ్య, కంటింజెంట్ నాయకులు దుర్గారావు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులకు రక్షణ లేదు

- 'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి -రాపూరు (నెల్లూరు)

వైసిపి ప్రభుత్వంలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విమర్శించారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర ఆదివారం 131వ రోజుకు చేరుకుంది. నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గం రాపూరు మండలం, తెగచర్ల క్యాంప్ వద్ద నుంచి యాత్ర ప్రారంభమైంది. క్యాంపు వద్ద

లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న గరిమెనపెంట ఎస్‌టి కాలనీ వాసులు

గరిమెనపెంట ఎస్‌టి కాలనీ వాసులు లోకేష్‌ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన గంగినేని పద్మమ్మ, మరో ముగ్గురికి సర్వే నంబర్ 75/3, 75/4, 75/5, 75/6లలో 17.20 ఎకరాలు భూమి ఉందని, ఆ భూమిని వైసిపి నాయకులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని తమ సమస్యలను వెల్లడించారు. వ్యవసాయం చేసుకోకుండా అడ్డుపడి బెదిరిస్తున్నారని వాపోయారు. కబ్జాదారుల నుంచి తమ భూములను కాపాడాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ.. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వైసిపి నేతలు ఇష్టారాజ్యంగా కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. టిడిపి హయాంలో భూమి కొనుగోలు పథకం ద్వారా పేదలకు భూములు ఇచ్చామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక వైసిపి నేతలు కబ్జా చేసిన భూములను తిరిగి బాధితులకు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రలో గరమెనపెంటలో స్థానికులతో సమావేశం నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యూ రామకూరు, గొనపల్లి మీదుగా పెనబర్తి వరకూ యాత్ర కొనసాగింది. ఆయన వెంట టిడిపినాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సంక్షోభంలో వ్యవసాయ రంగం

- ఎపి కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

ప్రజాశక్తి -నెల్లూరు

వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు అన్నారు. నెల్లూరులోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలక వర్గాలు తమ అనుకూల కార్పొరేట్ శక్తులకు పెద్దఎత్తున దేశ సహజ సంపదను దోచిపెడుతున్నాయని విమర్శించారు. ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు ఆహారం అందించే రైతులకు ఎటువంటి భరోసా కల్పించడం లేదన్నారు. రైతుల సమస్యలను గుర్తించేందుకు ఇటీవల నెల్లూరు నుంచి అనకాపల్లి వరకూ జీపుజాతాను నిర్వహించామని తెలిపారు. అలాగే కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో పాదయాత్రలు చేపట్టామన్నారు. వరి పంట సాగు చేస్తే పశువులకు ఎండుగడ్డి కూడా మిగలడం లేదని యాత్ర సందర్భంగా రైతులు, కౌలు రైతులు తమ ఎదుట వాపోయారని తెలిపారు. పసుపు పంటకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.6850 అయితే రైతులు రూ.నాలుగు వేలకే అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం కోసం దేశవ్యాప్తంగా ఆల్‌ఇండియా కిసాన్ సభ, ఎపిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం, ఇతర కార్మిక, కర్షకుల ఐక్యతతో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జులై ఆరున ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ ఆధ్వర్యంలో నగరంలో భారీ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.గురున్నాధం, ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్, జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, జిల్లా అధ్యక్షులు జె.వెంకమరాజు పాల్గొన్నారు.

ఉక్కు ప్రయివేటీకరణను అడ్డుకుంటాం

- ఉధృత పోరుకు మద్దతివ్వండి
- రౌండ్‌టేబుల్ సమాశంలో విశాఖ ఉక్కు పరిశ్రమ ఉద్యోగుల యూనియన్

ప్రజాశక్తి - నరసరావుపేట (పల్నాడు జిల్లా)

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను అడ్డుకుంటామని, ప్రత్యక్షంగా పనిచేసే వేలాదిమంది కార్మికులతో పాటు పరోక్షంగా ఉపాధి పొందుతున్న లక్షలాదిమంది కార్మికులు, విద్యార్థి, యువత, రైతులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు ఉద్ఘాటించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణపై అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఆదివారం రౌంట్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఉక్కు పరిశ్రమ ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి రామస్వామి

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి

ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని రంగాల ప్రజల సహకారంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని, అన్ని పార్టీలు, సంఘాలు సహకరించాలని కోరారు. ఉక్కు ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కితీసుకోవాలని 857 రోజులుగా పోరాడుతున్నామన్నారు. తమకు మద్దతుగా ఉద్యమిస్తున్న వారికీ కృతజ్ఞతలని చెప్పారు. ఉక్కు పరిశ్రమ కార్మిక యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు జె.రామకృష్ణ మాట్లాడుతూ.. ఉక్కు పరిశ్రమను ప్రభుత్వం రంగంలో కొనసాగిస్తామని కేంద్రం ప్రకటించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ మేరకు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం, సిపిఐ పల్నాడు జిల్లాల కార్యదర్శులు గుంటూరు విజయ్‌కుమార్, మారుతి వరప్రసాద్, ఇతర సంఘాలు, పార్టీల నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ నాటికి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రయివేటీకరణ ప్రతిపాదనను రద్దు చేయాలని, ఇందుకోసం ప్రజల మద్దతు కూడగట్టడంతోపాటు ప్రజాబ్యాలెట్ నిర్వహించాలని, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయిల్లో ప్రజలను చైతన్య పర్చాలని సమావేశంలో తీర్మానించారు.

రాష్ట్రాన్ని డ్రగ్స్ మాఫియాగా మార్చేశారు

- జనసేన అధినేత పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, రూరల్,కార్పొరేషన్

రాష్ట్రాన్ని డ్రగ్స్ మాఫియాగా మార్చేశారని, గంజాయి మత్తులో యువత నేరాలకు పాల్పడుతోందని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వారాహి విజయ యాత్రలో భాగంగా ఆయన ఆదివారం కాకినాడలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. ఏ మూలకు వెళ్లినా ముఖ్యమంత్రి అండ చూసుకుని వైసిపి నేతలు అడ్డగోలు దోపిడీలు చేస్తున్నారన్నారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారంటూ విరుచుకుపడ్డారు. గుండాగిరీ, రౌడీయిజం చేస్తున్నారన్నారు. బియ్యం ఎగుమతుల్లో రూ.15 వేల కోట్లు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.

ప్రస్తుత రాజకీయ పార్టీలు యువతను ఓట్ల కోసం వాడుకుంటున్నాయని తెలిపారు. వాళ్ల భవిష్యత్తు కోసం జనసేన పార్టీ పుట్టిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో క్రిమినల్ రాజకీయ నాయకులు పాలిస్తున్నారని చెప్పారు. 2009 నుంచి రాజకీయల్లో ఉండి ఉంటే ఇలాంటి క్రిమినల్ పార్టీ వైసిపికి అధికారం రాకుండా చూసుకొనేవాడినన్నారు. 151 సీట్లు వచ్చాయనే అహంకారంతో వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ద్వారంపూడి గూండాలను కాకినాడలో నిలబడి హెచ్చరిస్తున్నా.. నాకు అవకాశం వస్తే ఈ గూండాలను తన్నుకుంటూ తీసుకెళ్తా అని హెచ్చరించారు. దళిత డ్రైవరును చంపి డోర్ డెలివరీ చేస్తే ఎస్‌సి నేతలు మాట్లాడరా? అని ప్రశ్నించారు. ఎంపి కుటుంబాన్నే కిడ్నాప్ చేశారంటే శాంతిభద్రతల పరిస్థితి ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోందన్నారు. రాష్ట్రంలో 31,177 వేల మంది ఆడపిల్లల మిస్సింగ్ కేసులున్నాయని ఆరోపించారు. ఇది ఢిల్లీ జాతీయ



అభివాదం చేస్తున్న పవన్ కల్యాణ్

నిఘా విభాగం వారు రెండేళ్ల క్రితం చెప్పిన మాట అని అన్నారు. గంజాయి మత్తులోనే ఇదంతా జరుగుతుందన్నారు. ద్వారంపూడి కనుసన్నల్లోనే కాకినాడ పోర్ట్ నుంచి 56 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రవాణా అవుతుందని ఆరోపించారు. జగన్ రెండు ఏళ్ళ పాలనలో ద్వారంపూడి సింహాచలం పాదయాత్ర సమయంలో కోవిడ్ రోగుల కోసం కొన్న వస్తువులు దొంగతనం చేశారని ఎద్దేవా చేశారు.

ఉభయ గోదావరి జిల్లాల్లో ఏ గుండానూ గెలవనివ్వనని హెచ్చరించారు. లా అండ్ అర్డర్ చాలా క్లియర్ గా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. గౌడ్ బిడ్డను చెరకు తోటలో కాలిస్తే బిసిలు ఏం చేస్తున్నారన్నారు. తనకు అన్ని కులాలూ ఒక్కటే అన్నారు. యువత సినిమాను, రాజకీయాలను వేరు చేసి చూడాలని పిలుపునిచ్చారు. తాను కోరుకునేది ఇదేనన్నారు. సినిమాల్లో ఉండే అభిమానం వేరు, రాజకీయం వేరు అని స్పష్టం చేశారు. నన్ను చంపేస్తామని రకరకాలుగా బెదిరిస్తుంటారు. అయినప్పటికీ ప్రజల కోసం దశాబ్దకాలంగా పాటుపడుతున్నానని వెల్లడించారు.

పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించండి

ఉద్యోగ సంఘాల డిమాండ్

న్యూఢిల్లీ : పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని పలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. జాతీయ పెన్షన్ పథకం (ఎన్‌పిఎస్)పై సమీక్ష జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీకి ఈ మేరకు ఆయా సంఘాలు వినతి పత్రాలను అందించాయి. అంతేకాక ఆర్థిక శాఖ కార్యదర్శికి కూడా ఓ లేఖను అందజేశాయి. 2004 జనవరి 1వ తేదీ తర్వాత నియమితులైన ఉద్యోగుల కోసం అమలు చేస్తున్న ఎన్‌పిఎస్‌ను ఉపసంహరించుకోవాలని, వారికి జిపిఎఫ్‌ను అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎన్‌పిఎస్ పథకాన్ని అమలు చేయడం వల్ల ఉద్యోగుల పెన్షన్ మార్కెట్ అస్థిరతకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశాయి. గత ప్రభుత్వం ఎవరినీ సంప్రదించకుండా కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని విమర్శించాయి. నూతన పథకం ప్రారంభమైన 2003 నుండి దానిని వ్యతిరేకిస్తూనే ఉన్నామని గుర్తు చేశాయి. ఎన్‌పిఎస్ అమలు కారణంగా పదవీవిరమణ చేసిన ఉద్యోగుల సామాజిక, వృద్ధాప్య భద్రతకు ప్రమాదం ఏర్పడిందని ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తంచేశాయి. 2007లో జరిగిన జాతీయ మండలి స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఇచ్చిన లిఖితపూర్వక హామీని ప్రభుత్వం ఉల్లంఘించిందని ఆ సంఘాలు విమర్శించాయి.

ప్రజాశక్తి కార్యాలయంలో ఎంహెచ్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న తెలకపల్లి రవి

మోటూరు హనుమంతరావు జీవితం అనుసరణీయం

- వర్ధంతిలో సిపిఎం రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మోటూరు హనుమంతరావు జీవితం అనుసరణీయమని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంత వేత్తగా, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులుగా, ప్రజాశక్తి ప్రధాన సంపాదకులుగా పనిచేశారని తెలిపారు. మోటూరు 22వ వర్ధంతి కార్యక్రమం సిపిఎం రాష్ట్రకార్యాలయంలో ఆదివారం జరిగింది. ముందుగా మోటూరు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ మితవాదాన్ని, అతివాదాన్ని ఎదుర్కోవడంలో హనుమంతరావు చేసిన కృషి మరువలేనిదని చెప్పారు. పార్టీమీద నిర్బంధ కాలంలో అజ్ఞాతవాసం, జైలు జీవితం గడిపారని తెలిపారు. కడలూరు జైలులో ఉన్నప్పుడే ఆయనపై పోలీసులు కాల్పులు జరిపినప్పటికీ ధైర్యంగా ఎదుర్కొన్నారని చెప్పారు. అనేకమంది కార్యకర్తలను తీర్చిదిద్దారని, రాజకీయంగా ప్రభావితం పేర్కొన్నారు. కుటుంబాన్ని కూడా పార్టీ రాజకీయాలవైపు నడిపించారని తెలిపారు. మోటూరు జీవితం అందరికీ స్ఫూర్తి, అనుసరణీయం,. ఆచరణీయమని అన్నారు. ఆయనతో కొద్దిరోజులే పనిచేసినాకూడా అనుభవాలు చాలా నేర్చుకున్నానని చెప్పారు. రచయితగా, జర్నలిస్టుగా, పార్టీ ఆర్గనైజర్‌గా అనేక రూపాల్లో ప్రోత్సహించి అండదండలు ఇచ్చారని వివరించారు. యువతరాన్ని కూడా ఎప్పుడూ ప్రోత్సహిస్తుండేవారని పేర్కొన్నారు. ఆయన జ్ఞాపకాలు, స్ఫూర్తిని పార్టీవైపు నడిపిస్తుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మురళీకృష్ణ, జె.జయరాం, ఎ మాల్యాద్రి, ఎం.సూర్యారావు, సీనియర్ నాయకులు బి.ఆర్.తులసీరావు తదితరులు పాల్గొని మోటూరుకు నివాళు లు అర్పించారు.

ప్రజాశక్తి కార్యాలయంలో...

మోటూరు హనుమంతరావు వర్ధంతి కార్యక్రమం ప్రజాశక్తి రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఆయన చిత్రపటానికి ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్, సిజిఎం అచ్యుతరావు, పూర్వ సంపాకులు తెలకపల్లి రవి, ఎంవిఎస్ శర్మ పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మోటూరు హనుమంతరావు ఉద్యమ కారుడిగా, రాజకీయ సంపాదకుడుగా, మంచి ఉపన్యాసకుడిగా బహుముఖ సేవలందించారని, జర్నలిజంలో కొత్త పంథా తీసుకొచ్చారని అన్నారు. నిశితమైన పరిశీలనతో ప్రజల పక్షాన ఆయన సంపాదకీయాలు ఉండేవని చెప్పారు. ప్రజలకు సులువుగా.పదునుగా, అందరికీ అర్థమయ్యే తేలికైన భాషతో ఆయన రచనలు ఉండేవని చెప్పారు. భావజాల రంగంలో అతివాద, మితవాద ధోరణులకు వ్యతిరేకంగా పోరాడడంలో ఆయనది అందెవేసిన చెయ్యి అని వక్తలు కొనియాడారు. ప్రజల పక్షాలన ప్రజాశక్తిని నిలిపి, శాఖోపశాఖలుగా విస్తరించడానికి ఆయన గట్టి పునాది వేశారని అన్నారు. ఎంహెచ్ ఆశయాలను ముందుకుతీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు.

వైసిపి పాలనలో నేరాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

- ప్రజలకు చంద్రబాబు బహిరంగ లేఖ



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి పాలనలో రాష్ట్రం నేరాంధ్రప్రదేశ్‌గా మారిందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రప్రజలకు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. నవ్యాంధ్ర ప్రజలు జగన్ పాలనలో ప్రతిరోజు అనుభవిస్తున్న నరక యాతన చూసి ఎంతో ఆవేదనతో లేఖ రాస్తున్నానని తెలిపారు.

రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, బలహీనవర్గాలు, దళితులు, మైనార్టీలపై దాడులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పేవారిపై దాష్టీకాలు, వైసిపి నేతల భూకబ్జాలు, నేరగాళ్ల విశృంఖలత్వం, ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ల ఆత్మహత్యలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని వివరించారు. బాపట్ల జిల్లాల్లో అభశుభం తెలియని బాలుడు అమర్‌నాథ్‌ను అత్యంత పాశవికంగా సజీవ దహనం చేసిన ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. మహిళలపై వేధింపులు జరుగుతుంటే కఠిన చర్యలు తీసుకొని జగన్ ప్రభుత్వ విధానాలు ఇలాంటి ఘటనలకు ఊతం ఇవ్వడం నిజం కాదా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డ జోలికి వెళ్లాలంటే భయపడే పరిస్థితి రాష్ట్రంలో ఉంటే అక్కకు అండగా నిలిచిన బాలుడి ప్రాణాలు పోయేవి కాదు కదా? అని తెలిపారు. అమలాపురంలో మున్సిపల్ ఛైర్మన్‌పై వైసిపి కౌన్సిలర్ భర్త మంత్రి సమక్షంలోనే దాడికి దిగడం ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరుకు అద్దం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధ్వాన శాంతి భద్రతలకు నిదర్శనం విశాఖలో అధికార పార్టీ ఎంపి ఎంవివి సత్యనారాయణ భార్య, కుమారుడు, అతని ఆడిటర్ కిడ్నాప్ ఘటన అని పేర్కొన్నారు.

ఇదేనా అమృతకాల్ ?

- 2 లక్షల ఉద్యోగాలు పోయాయి
- మోడీ సర్కారుపై రాహుల్ ఆగ్రహం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యులు) నుంచి రెండు లక్షల ఉద్యోగాలను తొలగించడం ఏరకమైన అమృత్‌కాల్ అవుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. కొంతమంది పెట్టుబడిదారీ మిత్రుల ప్రయోజనం కోసం యువకుల ఉపాధి అవకాశాలను కేంద్రం దెబ్బతీస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. " పిఎస్‌యులలో 2014లో 16.9 లక్షల ఉద్యోగాలు ఉండగా, 2022లో 14.6 లక్షలకు తగ్గిపోయాయి. ఉద్యోగాలు తగ్గించడమే దేశ ప్రగతా? బిఎస్ఎన్ఎల్‌లో 1,81,127 మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఎస్ఎఐఎల్‌లో 61,928, ఎంటిఎన్ఎల్‌లో 29,140, ఎఫ్‌సిఐలో 28,063, ఒఎన్‌జిసిలో 21,120 మంది ఉద్యోగాలు కోల్పోయారు" అని ఓ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు.

ఉద్యోగ హామీలు ఏమయ్యాయి?

యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ బిజెపి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. సంస్థల్లో కాంట్రాక్టు రిక్రూట్‌మెంట్లు దాదాపు రెట్టింపు అయ్యాయని, కాంట్రాక్టు ఉద్యోగులను పెంచడం రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన రిజర్వేషన్ హక్కును తుంగలో తొక్కడమేనని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తల రుణాలు రద్దు చేయడం, పిఎస్‌యుల నుంచి ప్రభుత్వ ఉద్యోగాలను తగ్గించేయడం ఎలాంటి అమృత్‌కాల్ అవుతుంది? నిజంగానే అమృత్‌కాల్ అయితే ఉద్యోగాలు ఎందుకు మాయమవుతున్నాయి? ఇది ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసే కుట్ర కాదా?' అని ప్రశ్నించారు. దేశంలో రికార్డు స్థాయిలో నిరుద్యోగం పెరిగిపోయిందని, కొద్దిమంది పారిశ్రామిక మిత్రుల కోసం లక్షలాది మంది యువకుల ఆశలకు ప్రభుత్వం గండికొట్టిందని ఆయన విమర్శించారు. పిఎస్‌యులకు ప్రభుత్వం అండగా నిలిస్తే ఆర్థికంగా బలపడతాయని, ఫలితంగా ఉద్యోగాల కల్పన జరుగుతుందని తెలిపారు. పిఎస్‌యులంటే దేశం, దేశ ప్రజల ఆస్తి అని, వాటిని ప్రమోట్ చేసినట్లయితే దేశ ప్రగతి మార్గాన్ని పటిష్టం చేస్తాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

రాష్ట్రంలో అవినీతిపై విచారణ : జివిఎల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఇసుక, మద్యం, మైనింగ్ రంగాల్లో అనేక స్కామ్‌లకు పాల్పడుతూ పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని, ఈ విషయంపై విచారణ జరిపించాలని బిజెపి రాజ్యసభసభ్యులు జివిఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు. విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో శాంత భద్రతలు క్షీణించాయని, ఇందుకు తాజా ఘటనలే నిదర్శనమన్నారు. విశాఖలో అధికారపార్టీ ఎంపి కుటుంబానికే రక్షణ లేదంటే ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు.

PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 318 | విజయవాడ, సోమవారం 19 జూన్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Monday 19 June 2023 | Rs

పేదల జోలికొస్తే ఖబడ్దార్..

- భూపోరాటం నుంచి వెనక్కి తగ్గం
- మహబూబాబాద్ బస్సుయాత్ర సభలో బృందాకరత్

లోపలి పేజీలో..

సిపిఎం రాష్ట్రకార్యాలయంలో మోటూరు హనుమంతరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తదితరులు

మోటూరు హనుమంతరావు జీవితం అనుసరణీయం

- వర్ధంతిలో సిపిఎం రాష్ట్రకార్యదర్శి శ్రీనివాసరావు

లోపలి పేజీలో..

స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ విధానాలు

రద్దు చేయాల్సిందే!

- విద్యుత్ ఛార్జీల పెంపును ప్రతిఘటించాలి
- 30న ధర్నాలకు వామపక్షాల సదస్సు పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం ప్రజలపై మోపిన అదనపు విద్యుత్ భారాలను తిప్పికొట్టాలని వామపక్షాల రాష్ట్రసదస్సు పిలుపునిచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ నెల 30వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాలు లేదా సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నాలు చేపట్టాలని, జిల్లాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలతో పాటు, సంతకాల సేకరణ, శాసన సభ్యులకు మెమోరాండాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. విద్యుత్ చార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఆదివారం సదస్సు జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, ప్రధాన తీర్మానాన్ని సదస్సు ముందు ప్రతిపాదించారు. కేంద్రప్రభుత్వానికి సిఎం జగన్ సాగిలపడి ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతున్నారని శ్రీనివాసరావు విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాలే అమలు చేయని విద్యుత్ సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో ప్రపంచ బ్యాంకు షరతులకు చంద్రబాబు నాయుడు తలొగ్గి విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తే ఇప్పుడు కేంద్రప్రభుత్వం షరతులకు జగన్ తలొగ్గారని తెలిపారు. మోడీ, జగన్ కలిసి కొత్త రూపాల్లో భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల భారం భరించలేక చిన్న పరిశ్రమలు, చేతివృత్తిదారులు దివాళా తీశారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడి ప్రభుత్వం ఇప్పుడు మీటర్లను బిగిస్తున్నదని తెలిపారు. కేంద్రం తీసుకొచ్చే సంస్కరణల వల్ల పెట్రోల్, డీజిల్ చార్జీలు రోజువారీ ఎలా వడ్డిస్తున్నారో విద్యుత్ చార్జీలు కూడా అలానే మోపే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రారంభ దశలోనే వీటిని తిరస్కరిస్తే ప్రజలపై భారాలు పడవని చెప్పారు.

అభివాదం చేస్తున్న వామపక్షాల నేతలు

పార్టీలకు అతీతంగా విద్యుత్ భారాలపై పోరాటాలు నిర్వహించాలని కోరారు. అప్పుడే ప్రభుత్వం భారాలపై వెనకడుగు వేస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ చట్టసవరణ బిల్లును వ్యతిరేకించాలని రాష్ట్రంలోని ఎంపిలకు వినతిపత్రాలు ఇవ్వాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడు తూ విద్యుత్ సంస్కరణల అమలు చేసేందుకు జగన్‌కు ఎందుకంత ఉబలాటకమని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే విద్యుత్ భారాలు మోపనని ఇప్పటి వరకు సుమారు రూ.50వేల కోట్ల భారాలను ప్రజలపై మోపారని తెలిపారు. ఈ భారాలను ఎందుకు మోపారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గజదొంగలాగా పట్టపగలే ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. తక్కువ ధరకే విద్యుత్ దొరుకుతున్నా మార్కెట్‌లో అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. అదానీ కంపెనీతో కుమ్మకయ్యారని, ట్రాన్స్‌మిషన్ల మరమ్మత్తులు చేసే షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు స్మార్ట్‌మీటర్ల టెండర్ అప్పగించారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రూ.17వేల కోట్ల భారాలు ప్రజలపై మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చండీఘర్, రాజస్థాన్ రాష్ట్రాల్లో రూ.10వేల లోపు ఉన్న స్మార్ట్‌మీటర్‌ను రూ.37వేలతో ఎందుకు కొనుగోలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు.

సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్రనాయకులు పి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు షరతులతో చంద్రబాబు తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను ప్రజలు తిరస్కరించారని గుర్తుచేశారు. ప్రపంచబ్యాంకుకు దళారీగా మారిన మోడీప్రభుత్వం ఆ సంస్కరణలను అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తోందని మండిపడ్డారు. ఇలాంటి సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో జరిగినట్లే పెద్దఎత్తున మరో ఉద్యమం జరగాలని కోరారు. సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రజలపై ఎలాంటి భారాలు మోపడం లేదని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మిగతా 5లో

ఢిల్లీలో ఘోరం

- ఇద్దరు మహిళల కాల్చివేత
- ముగ్గురు నిందితుల అరెస్ట్

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో జరగరాని ఘోరం జరిగిపోయింది. నైరుతి ఢిల్లీలోని ఆర్కే పురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ బస్తీ ఏరియాలో ఆదివారం తెల్లవారు జామున కొందరు దుండగులు దాడి చేసి ఇద్దరు సోదరీమణులను తుపాకీతో కాల్చి చంపారు. దేశ రాజధానిలో దిగజారిన శాంతి భద్రతలకు ఇదొక నిదర్శనమని, ఢిల్లీ పోలీసులు కేంద్రం అధీనంలో పనిచేస్తున్నందున దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్ విమర్శించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుణ్ణి, అతడి సహచరుణ్ణి అరెస్టు చేశామని ఢిల్లీ డిప్యూటీ పోలీస్ కమిషనర్ మనోజ్ తెలిపారు. తెల్లవారు జామున 4.40 గంటల ప్రాంతంలో పోలీస్ స్టేషన్‌కు ఫోన్‌కాల్ వచ్చిందని ఆయన చెప్పారు. నెత్తుటి మడుగులో పడి వున్న ఆ ఇద్దరు సోదరీ మణులను సఫ్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చనిపోయారని డిసిపి తెలిపారు. చనిపోయిన ఇద్దరు తోబుట్టువులను పింకీ (30), జ్యోతి (29)గా గుర్తించారు. దీనికి ఆర్థిక లావాదేవీలే కారణమై ఉండొచ్చని పోలీసులు తెలిపారు. హతుల సోదరుడిని కలిసేందుకు వచ్చిన ముగ్గురు వ్యక్తులు మనీ సెటిల్‌మెంట్ విషయమై అతనితో గొడవ పడినట్లు తమ ప్రాథమిక విచారణలో తేలిందని అన్నారు. ప్రస్తుతం అనుమానితులు అర్జున్, మైఖేల్, దేవ్‌లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలపై 20 నుంచి మహా పాదయాత్ర

- నెల్లిపాకలో భారీ బహిరంగ సభ

లోపలి పేజీలో..

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో

తెలుగు కుర్రాళ్ల సత్తా

- హైదరాబాద్‌కు చెందిన చిద్విలాస్ రెడ్డికి మొదటి స్థానం
- టాప్-10లో ఆరుగురు మనవాళ్లే..!
- బాలురు 36,204 మంది, బాలికలు 7,509 మంది ఉత్తీర్ణత

వావిలాల చిద్విలాస్ రెడ్డి

న్యూఢిల్లీ : అత్యంత ప్రతిష్టాత్మక ఐఐటి ప్రవేశ పరీక్ష జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదలయ్యాయి. హైదరాబాద్ జోన్‌కు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి (నాగర్‌కర్నూల్) మొదటి స్థానం సాధించాడు. అలాగే, టాప్-10 ర్యాంకుల్లో ఆరుగురు తెలుగు విద్యార్థులే ఉండటం గమనార్హం. మొత్తం 43 వేల మందికి పైగా విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక పరీక్షను క్లియర్ చేశారు. ఫలితాలతో పాటు తుది కీని కూడా ఐఐటి గువహతి విడుదల చేసింది.

ఐఐటి గువహతి విడుదల చేసిన ఫలితాల ప్రకారం.. ఈ ఏడాది నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షలో చిద్విలాస్‌రెడ్డి 360 మార్కులకు గానూ 341 మార్కులు సాధించాడు. హైదరాబాద్ జోన్‌కు చెందిన నాయకంటి భవ్య శ్రీ 298 మార్కులతో బాలికల విభాగంలో మొదటి స్థానాన్ని పొందారు.

ఐఐటి- జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో రెండు పేపర్లకు గానూ మొత్తం 1,80,372 మంది హాజరు కాగా.. వీరిలో 43,773 మంది అర్హత సాధించారు. వీరిలో బాలురు 36,204 మంది, బాలికలు 7,509 మంది బాలికలు పరీక్షను క్లియర్ చేశారు. ఈ నెల 4న ఈ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా, జాయింట్ సీట్ అలోకేషన్ (జేఓఎస్ఏఏ లేదా జోసా) కౌన్సిలింగ్ సోమవారం (19న) నుంచి ప్రారంభం కానున్నది. సుమారు 45 వేల మందిని 'జోసా' కౌన్సిలింగ్‌కు అర్హత కల్పిస్తారు.

టాప్-10లో ఆరుగురు హైదరాబాద్ జోన్ వారే..!

కాగా, టాప్ పది ర్యాంకుల్లో ఆరుగురు హైదరాబాద్ జోన్ నుంచే ఉండటం గమనార్హం. హైదరాబాద్ జోన్‌కు చెందిన రమేశ్ సూర్య తేజ రెండో ర్యాంకు సాధించగా, రూర్కీ జోన్‌కు చెందిన రిషి కల్రా మూడో స్థానం పొందారు. ఆ తర్వాతి ర్యాంకుల్లో రాఘవ్ గోయల్ (రూర్కీ), అడ్డగడ వెంకట శివరామ్ (హైదరాబాద్), ప్రభవ్ ఖండేల్వాల్ (ఢిల్లీ), బిక్కిన అభినవ్ చౌదరి(హైదరాబాద్), మలేయ్ కెడియా (ఢిల్లీ), నాగిరెడ్డి బాలాజి రెడ్డి(హైదరాబాద్), యన్కంటి పాణి వెంకట మహేందర్ రెడ్డి (హైదరాబాద్) లు వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచారు.

టాప్ 500 మంది అభ్యర్థులలో ఐఐటి హైదరాబాద్ జోన్ నుంచి 174 మంది, ఐఐటి ఢిల్లీ జోన్ నుంచి 120 మంది, ఐఐటి బాంబే జోన్ నుంచి 103 మంది ఉన్నారు. మొత్తం 13 మంది విదేశీ విద్యార్థులు పరీక్షలో అర్హత సాధించారు. అలాగే 155 మంది ఓవర్సీస్ సిటిజెన్స్ ఆఫ్ ఇండియా (ఒసిఐ) అభ్యర్థులు పరీక్షను క్లియర్ చేశారు.

అమర్నాథ్ తల్లిని పరామర్శిస్తున్న రమాదేవి

అమర్నాథ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

- ఒకరికి ఉద్యోగం, భూమి ఇవ్వాలి
- సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి డిమాండ్

ప్రజాశక్తి -చెరుకుపల్లి (బాపట్ల)

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెం గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి ఉప్పాల అమర్నాథ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. రమాదేవి డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఉప్పాలవారిపాలెంలో మృతుని కుటుంబసభ్యులను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమర్నాథ్‌ను సజీవంగా దహనం చేయడం దుర్మార్గమన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత మిగతా 5లో

2.7 లక్షల ఉద్యోగాలు హుష్

- మోడీ పాలనలో తీరు
- ప్రభుత్వరంగ సంస్థల్లో పర్మినెంట్ ఉద్యోగాల కుదింపు
- కేంద్ర సర్వే వెల్లడి

(ఫైల్)

న్యూఢిల్లీ: కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పర్మినెంట్ ఉద్యోగాలపై కత్తి గట్టింది. గత దశాబ్ద కాలంలో భద్రతతో కూడిన 2.7 లక్షల శాశ్వత ఉద్యోగులను లే ఆఫ్‌ల పేరుతోనో, విఆర్ఎస్ పేరుతోనో బలవంతంగా తొలగించింది. పర్మినెంట్ పోస్టులను కుదించేసి, జాబ్ మేళాల పేరుతో తాత్కాలిక నియామకాల జాతరకు తెర లేపింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో (సిపిఎస్ఈల్లో) ఉద్యోగాలు, సంస్థల ఆర్థిక పరిస్థితిపై నిర్వహించిన అధికారిక సర్వే ప్రకారం గత దశాబ్దంలో ఈ సంస్థల్లో శాశ్వత ఉద్యోగాలు 2.7 లక్షల మేర తగ్గాయి. స్వాతంత్రానంతర భారత దేశ చరిత్రలో ఇంత పెద్దయెత్తున పర్మినెంట్ ఉద్యోగాల్లో కోత పెట్టడం బహుశా ఇదే మొదటిసారి.

2012-13నుండి 2021-2022 సం.రాల మధ్య కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో శాశ్వత ఉద్యోగాలు భారీగా కుదించబడినట్లు కేంద్ర సర్వే స్పష్టం చేసింది. 2013 మార్చి 31 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల్లో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య 17.3 లక్షలు ఉండగా 2022 మార్చి చివరి నాటికి అది 14.6 లక్షలకు తగ్గింది! అంటే 2.7 లక్షల ఉద్యోగాలు హుష్ కాకి అయిపోయాయన్న మాట. సర్వే నిర్వహించిన 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 248 మాత్రమే పనిచేస్తున్నాయి.

ఉద్యోగాల కుదింపుతో కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల స్వభావం మారిపోయింది. పర్మినెంట్ రిక్రూట్‌మెంట్ తగ్గించి, తాత్కాలిక రిక్రూట్‌మెంట్‌ను పెంచారు. . తాత్కాలిక ఉపాధిలో నిర్దిష్ట కాల పరిమితితో కూడిన కాంట్రాక్టు, రోజువారీ కూలీ పని ఉంటుంది. 2013లో ప్రభుత్వరంగ సంస్థల్లో మొత్తం 17.3 లక్షల మంది కార్మికుల్లో 19 శాతం మంది తాత్కాలిక కార్మికులు. వీరిలో 17 శాతం మంది ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ కార్మికులు కాగా, 2 శాతం మంది దినసరి కూలీలు. 2022లో, ఈ స్థిర-కాల కాంట్రాక్టు కార్మికుల సంఖ్య మొత్తం కార్మికులలో 36 శాతానికి, రోజువారీ కూలీల సంఖ్య 6.6 శాతానికి పెరిగింది. దీంతో తాత్కాలిక కార్మికుల సంఖ్య మొత్తం కార్మికుల్లో 42.6 శాతానికి పెరిగింది. మోదీ హయాంలో ఒక దశాబ్దంలో ప్రభుత్వరంగ సంస్థల్లో తాత్కాలిక కార్మికుల సంఖ్య మొత్తం శ్రామికశక్తిలో 19 శాతం నుంచి 42 శాతానికి పెరిగింది.

మోడీ హయాంలో ఏడు ప్రభుత్వరంగ సంస్థల లో భారీగా ఉద్యోగులను తొలగించారు. వాటిలో బిఎస్ఎన్ఎల్ అగ్రస్థానంలో ఉంది. ఆ సంస్థ సిబ్బందిని లక్షా 81 వేలకి కుదించారు. ఆ తరువాతి స్థానంలో ఎంటిఎన్ఎల్ నిలిచింది. ఆ సంస్థ 34 వేల 997 మంది కార్మికులను తగ్గించింది. స్వచ్ఛంద పదవీ విరమణ పథకం (విఆర్ఎస్) పేరుతో వారిని ఇంటికి సాగనంపారు. తర్వాతి మిగతా 5లో

24 వరకు ఒంటిపూట బడులు

- పాఠశాల విద్యా కమిషనర్ సురేష్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఒంటిపూట బడులను ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రమంతా వేసవితాపం దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే మరోవారం ఒంటిపూట బడులు కొనసాగించనున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉదయం 7.30 నుంచి 11.30 గంటల వరకు నడుస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం 8.30 నుంచి 9 గంటల వరకు రాగిజావ, 11.30 నుంచి 12.00 గంటల వరకు మధ్యాహ్నం భోజనం అందించాలని ఆదేశించారు.

చెలమ నీరే దిక్కు

- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- అధికారుల సమావేశాలను బహిష్కరించిన గిరిజనులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పోలవరం నిర్వాసితుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రాథమిక అవసరాలలో ఒకటైన తాగునీరు అందించడంలోనూ చిత్తశుద్ధి కొరవడింది. కొండమొదలు పంచాయతీలోని కొండమొదలు, తాడివాడ, మెట్టగూడెం, కొక్కిరగూడెం, నడిపూడి, తెలిపేరు, సోమర్లపాడు కొత్తగూడెం, పెద్ద గూడెం, కథనాపల్లి పది గ్రామాల నుంచి 500 గిరిజన కుటుంబాలను గంగవరం మండలం నేలదోనెలపాడులో నిర్మించిన పునరావాస కాలనీకి గతేడాది ఆగస్టులో ప్రభుత్వం పంపించింది. ఈ కాలనీలో రెండు బోర్లు ఉండగా, వాటిలో కొండమొదలు, తాడివాడ, మెట్టగూడెం, కొక్కిరగూడెం, నడిపూడి, తెలిపేరు ఐదు గ్రామాల ప్రజలకు సరఫరా చేసే బోరు ఒట్టిపోయింది. గత ఆరు నెలలుగా నీటి ఎద్దడి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారుల చొరవ లోపించింది. బోర్లు వేసే క్రమంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం వెరసి నిర్వాసితులు నీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు. పోలవరం ప్రాజెక్టు నుంచి గతేడాది ఆగస్టులో వచ్చిన వరదలకు బ్యాక్ వాటర్ దేవీపట్నం మండలంలోని అనేక గ్రామాలను చుట్టుముట్టింది. దీంతో, కుటుంబాలతో సహా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కొండమొదలు ప్రజలు పునరావాస కాలనీకి చేరారు. ఇప్పటికీ కనీస వసతులు, సౌకర్యాలు లేవు.

తాగునీటి సమస్య పరిష్కారంలో చిత్తశుద్ధి లేమి

తాగునీటి ఎద్దడిని పరిష్కరించాల్సిన అధికారులు వేసవి కాలం కావడంతో భూగర్భ జలాలు అడుగంటాయంటూ సాకు చెబుతున్నారు. ఆ ప్రాంతంలో అందుబాటులో ఉన్న రెండు చేతి పంపులు సైతం పనిచేయడం లేదు. పంపులు మరమ్మతులు చేయడం లేదా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించడం లేదు. దీంతో, తాగునీటి కోసం రెండు కిలోమీటర్ల దూరంలోని ట్రస్టు నుంచి క్యానుల ద్వారా కొన్ని గిరిజన కుటుంబాలు నీరు తెచ్చుకుని దాహార్తిని తీర్చుకుంటున్నాయి. వృద్ధులు, వాహన సౌకర్యంలేని అత్యధికమంది దీనావస్థలో జీవనం సాగిస్తున్నారు. ఈ పరిస్థితులలో ఇటీవల సమీపంలో ఎండిపోయిన చెరువు పక్కన నిర్వాసిత గ్రామస్తులే చెలమను తవ్వుకున్నారు. ఆ నీటినే బకెట్లు, బిందెలతో కిలోమీటరు దూరం నుంచి తెచ్చుకుని గత కొన్ని రోజులుగా తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. తాగేందుకు కాచి చల్లార్చి వినియోగిస్తున్నారు. పునరావాస కాలనీలో పంచాయతీ నిధులు ఖర్చు పెట్టేందుకు తమకు అనుమతులు లేవని పంచాయతీ మిగతా 5లో

తవ్వుకున్న చెలమ నుంచి నీరు తెచ్చుకుంటున్న నేలదోనెలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్వాసితులు

కెకె లైన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్

- పలు రైళ్లు రద్దు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ, విశాఖ

వాల్తేరు డివిజన్‌లోని కొత్తవలస-కిరండుల్ (కెకె) లైన్‌లో బొడ్డవర వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో మొత్తం ఆరు వ్యాగన్లు పట్టాలు తప్పాయని రైల్వే అధికారులు తెలిపారు. వాల్తేర్ డిఆర్ఎం అనుప్‌కుమార్ సత్పతి, సీనియర్ అధికారుల బృందం సంఘటనా స్థలానికి చేరుకొని యుద్ధప్రాతిపదికన పునర్నిర్మాణ పనులు చేపట్టారు. ఈ ప్రమాదం కారణంగా ఆదివారం రాత్రి విశాఖలో బయలుదేరాల్సిన 18514 విశాఖపట్నం-కిరండుల్ నైట్ ఎక్స్‌ప్రెస్‌ను సోమవారం కిరండుల్‌లో బయలుదేరాల్సిన 18513 కిరండుల్-విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. ఆదివారం కిరండుల్‌లో బయలుదేరిన 18513 కిరండుల్ -విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్ కోరాపుట్టు, రాయగడ, విజయనగరం మీదుగా విశాఖపట్నం చేరుకుంటుందని అధికారులు తెలిపారు.

ఆదివారం టెల్ అవీవ్‌లో భారీ నిరసన ర్యాలీ

న్యాయ వ్యవస్థ పీక నులిమే బిల్లుకు వ్యతిరేకంగా

ఇజ్రాయిల్‌లో మళ్లీ నిరసనల హోరు

టెల్ అవీవ్: న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేందుకు బెంజిమిన్ నెతన్యాహు నేతృత్వంలోని పచ్చి మితవాద ప్రభుత్వం తీసుకొచ్చిన వినాశకర న్యాయ సంస్కరణల బిల్లుకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ అంతటా మళ్లీ నిరసనలు హోరెత్తాయి. అప్రజాస్వామికమైన ఈ న్యాయ సంస్కరణలపై ప్రతిపక్షాలతో జరిపిన చర్చలు ప్రతిష్టంభనలో పడిన కొద్ది రోజులకే టెల్ అవీవ్‌తో సహా అన్ని ముఖ్య పట్టణాలు నిరసనలతో అట్టుడికిపోయాయి. కరడుగట్టిన మితవాది బెంజిమిన్ నెతన్యాహు న్యాయమూర్తుల ఎంపిక అధికారం ప్రభుత్వానికే ఉండాలని పట్టుబడుతున్నారు అంతేకాదు, న్యాయవ్యవస్థ అధికారాలకు కత్తెర వేసే పలు ప్రతిపాదనలను ఈ బిల్లులో పొందుపరిచారు. ఇజ్రాయిలీ ప్రజాస్వామ్యాన్ని సమాధి చేసేలా ఈ సంస్కరణలు ఉన్నాయని ప్రతిపక్షాలు విమర్శించాయి. న్యాయ సంస్కరణలపై నిరసనలు వెల్లువెత్తుతుండడంతో దీనిపై ఏకాభిప్రాయం కోసం ప్రయత్నిస్తామని, అంతవరకు ఈ బిల్లును పక్కన పెడుతున్నామని గత మార్చిలో నెతన్యాహు మిగతా 5లో

అక్షరం

ప్రజాశక్తి
www.prajasakti.com
facebook/prajasakti, twitter/prajasakti

4 | విజయవాడ | సోమవారం 19 జూన్ 2023



"నేను మరణించే లోపల ఈ ప్రపంచాన్ని ఇంకొంచెం అందంగా మలచటమే నా రచనల ఉద్దేశం."
- కె.శివరామ కారంత్

యుద్ధానంతర శోకగీతం

నువ్వు వచ్చావు కదా
ఈ చిత్తడి సాయంత్రం
చలిలో పెనుగాలులహోరు వలయంలో
సన్నని దారుల గుండా లోతైన లోయల దాటి
పాములా వంకరలు తిరుగుతూ ప్రవహిస్తున్న
వంకలు వాగులు నదుల మీదుగా ఈది
శిఖరాలపై ఎగిరి
నీదైన నీదాని కోసం నీకు నువ్వు ఓడిపోయి
నిన్ను నువ్వు త్యజించి
రాజమహాలు నుంచి రంగుల చక్రంలోంచి
ఈ ఇనుప చువ్వల చట్రం నుంచి
చుట్టుముట్టిన అలవికాని కాంక్షల నుంచి
అబద్ధపు జీవనంలోంచి
బయల్పడుతూ బయట పడుతూ
ఒకపెద్ద నిప్పుల కుంపటిని మోస్తూ
ఒక అపకీర్తి వాదనను భరిస్తూ
ఇన్ని కత్తుల వంతెనల్ని దాటుకుంటూ
ఇన్ని గొంతు మీది
అడకత్తెరల్ని పక్కకు తోసేసుకొంటూ
ఇక్కడి ఈ సమాధుల వనంలోకి
ఈ శ్మశాన ప్రశాంతతలోకి
గెలవ ప్రయత్నించి పోరాడి ఓడిపోయి
మరణించిన నీ ప్రియ చెలికాడిని
బతికించడానికై కదా
వో జీవన రవళివై వచ్చావు
ఈ క్రూర ఘోర మృగారణ్యంలో ఒక్కర్తివి నువ్వు
రక్తం వర్షిస్తున్న పాదాల్ని లెక్కచేయక
సాగిన ఒంటరి దారివి నువ్వు
దారంతా పరుచుకున్న నరికే కత్తుల్ని దూసే బాకుల్ని
లెక్కచేయక నడచిన పాదానివి నువ్వు
నిజంగా ఒక సాహసానివి
ఒక అద్భుత చరిత్రవి
నైతిక అనైతికాల మధ్య
మనసు మాత్రమే చూడగల సరళ రేఖవి
గొప్ప ముగింపునకు శ్రీకారానివి
ఎన్ని యోజనాల దూరమో
ఎన్ని యుగాల యుద్ధమో
ఇంకా సాగుతూనే ఉంది !
మసీదు గోడల మీదనో
మందిర గోపుర కలశాల పైనో
పావురాల కుత్తకలు తెగనిదెప్పుడు
నువ్వూ నేను ఒక్కరిమే కాదు ;
ప్రేమ ఎప్పుడూ
ఒక కళింగ యుద్ధానంతర శోక గీతం
రా ... నా ప్రియ నెచ్చెలీ ...
నన్ను అనునయిస్తూ
ఈ చలనరహిత శయన మందిరంలోకి
నిర్భయ ప్రపంచంలో రేపు
మనం తొలి పొద్దయి ఉదయిద్దాం!

– లోసారి సుధాకర్
99499 46991

దృఢత్వం

ఎప్పుడూ ఇలాగే
ఉంటుందనుకోలేం
ఇంకేదోలా ఉండాలని
ఊపిరి కొయ్యకు ఆశల్ని మూట గట్టుకొని
ఊరకుండనూ లేము
అడుగులకిరువైపులా
ఆరిపోయిన దీపాలుంటాయి
అరికాలిలో దిగిన ముళ్లను
మౌనంగా పెకలించడం నేర్చుకోవాలి
గుండె పగిలిన భారాన్ని
పెదవి బిగువున భరించడం సాధన చేయాలి
కొమ్మల నుంచి రాలిపడేవన్నీ పువ్వులే కాదు;
పండిపోయిన ఆకులు
ఎండిపోయిన కాయలూనూ !
కొంత ప్రయాణం తర్వాత
మిగిలేది అలసటే కాదు..
అనుభవం కూడా
ఎన్నిసార్లు కలిపి కుట్టుకున్నా
ఎవరో ఒకరు కదుపుతూనే ఉంటారు
విరిగిన ముక్కల్ని చూసి నవ్వుకుంటూ వెళ్లిపోతుంటారు
గ్రుంకిన పొద్దు అంచుపై వెలిగే ఎర్రని రవ్వలు
వేకువ ముంగిటిలో రాత్రి వేసిన మంచు ముగ్గులు
ఇప్పుడిక
ఏ తుపానుకు జడవని దఢత్వం పొందాలి
ఏ వెన్నెల వేడికి కరగని ఖచ్చితత్వాన్ని
ఆసాంతం నింపుకోవాలి !

– సునీత గంగవరపు
94940 84576

తారతమ్యాలు

ఒకడు ఏసీలో తల దూర్చి
గోడలకు గొళ్ళేలు పెట్టాడు
ఇంకొకడు కూలర్లో కుదబడి
ఒళ్ళు చల్లార్చుకుంటున్నాడు
బతుకు లెక్క తూసుకుంటూ
వీధుల్లో ఐస్ఫ్రూయిలు అమ్మే
పోరాటంలో పోటీలు పడ్డారు!

అందరికీ ఎండ ఒకటి కాదా?
ఒకడిది ఒళ్ళు దాచే పోరాటం
వేరొకని పొట్ట తూచే పోరాటం
ఒకరు ఎండకు దడిచి దాగితే
ఒకరిది ఎండలో కాగే బతుకు
బాప్ రే! శరీర ధర్మాలు ఒకటే
ధనం కూడే ధర్మాలే మారాయి !
ఇక్కడంతా ఆర్థిక తూకం వివక్షే
బతుకు భారం మాత్రం సాపేక్షం

- ఉన్నం వెంకటేశ్వర్లు

హృదయాన్ని తాకే కవిత్వం

"కవిత్వం ప్రేరకశక్తే కానీ, చోదక శక్తి కాదు. కవిత్వంలో పద, భావ చిత్రాలు, ఊహలతో పాటు ఒక తాత్వికమైన సారాంశం ఆవిష్కరించాల. అదే సృజన అంటే ..!" ఈమాట ఏ కవి అయితే చెప్పాడో, ఈ పదాలను ఏ కవి అయితే అనుకున్నాడో, ఆ కవి రాసిన అన్ని కవితల్ని చదివాక, పరిశీలించాక అతను ఏ మాట అయితే చెప్పాడో ఆ మాటకి కట్టుబడి కవిత్వం రాస్తున్న వ్యక్తిగా నాకు కనిపించాడు.

2006లో కవిత్వ ప్రయాణం మొదలుపెట్టిన ఈ కవి ఈ క్షణం వరకు పుస్తకం తీసుకురాలేదు. ఒకటి, రెండుసార్లు కవిత్వ సంకలనం పేరు ప్రకటించినప్పటికీ ఎందుకో అతను పుస్తకరూపంలో పలకరించలేదు. రూపాయి తలమీద రాజై కూర్చునే మనిషిని అసహ్యించుకుంటాడు. వరద గుడి తాకి, సంబరపడే మనుషుల్ని కోరుకుంటున్నాడు. జీవించడం మర్చిపోయిన మనుషుల సమూహానికి ఓ దారి చూపే కవిత్వం రాస్తున్నాడు. వెన్నెల తోటల వనమాలి కావలసిన మనిషి, వసంత మేఘం కావాల్సిన మనిషి, జనం మనిషి కావాల్సిన మనిషీ, దేహమంతా మట్టి పూలుముకున్న మనిషి కోసం ఆరాటపడుతున్నాడు. మూడు ముక్కల్లో చెప్పాలంటే అతని కవిత్వం రూపాయిని ప్రేమించని మనుషులు చుట్టూ తిరుగుతుంది. మనుషుల్ని ప్రేమించే, మనుషులను గౌరవించే, మనుషుల్ని దీవించే భావనల చుట్టూ అల్లుకుంటుంది. వ్యాపారాన్ని అసహ్యించుకుంటుంది. రైతుని హత్తుకుంటుంది. అతని వాక్యాలు మెలకువ కిరణాలు. చీమలపాటల పల్లవి ఈ కవిత్వం.

2006 మార్చి 12వ తేదీన ఇరాక్ యుద్ధ ఖైదీల విషాదాన్ని 'ప్రతి చర్య' అనే కవిత ద్వారా మొట్టమొదటిగా ఆవిష్కరించాడు. అయితే అప్పటివరకు అతని లోపల అనేక సంఘర్షణలు ఉండి ఉండొచ్చు. అతను ఇదివరకు చదివిన సాహిత్యం అతన్ని కదిలిస్తూ ఉంటుంది. ఆ కదలికలో నుంచి, ఆ చలనాల నుంచి ఈ కవి విస్ఫోటనం చెందాడు. 2007లో వస్తు వినిమయ సంస్కృతి మీద అతను రాసిన 'మాయ' అనే కవిత చాలా ప్రసిద్ధి పొందింది. ప్రపంచీకరణ, దాని పర్యవసనాలు మీద ఏ సదస్సు జరిగినా, ఏ కార్యక్రమం జరిగినా ఈ కవితని కచ్చితంగా

ఉటంకించాల్సిందే!

"అందాల పోటీలు నిర్వహించబడతాయి
ఒక ఆసియా సుందరి కిరీటం ధరిస్తుంది
నా దేశ సంపద ఏడేడు సముద్రాలు దాటుతుంది
క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించబడతాయి
ఒక పొట్టివాడో, పొడుగువాడో
సెంచరీ కొడతాడు
నా దేశ సంపద ఏడేడు సముద్రాలు దాటుతుంది
మెగా బంగారం
మీకోసం క్విజ్‌లు నిర్వహించబడతాయి
ఒక ఆరేళ్ల పాప అసాధారణ ప్రతిభ ప్రదర్శిస్తుంది
నా దేశ సంపద ఏడేడు సముద్రాలు దాటుతుంది
అంతటా మాటల మాయ
ఒక ఖరీదు భాష
వినోద దృశ్యాల వెనక విస్తరించిన మోసం
వినియోగ సంస్కృతి వెనక విలువల విధ్వంసం
మనిషి వస్తువు కింద పడి మరణించాడు ..."

ఇవాళ వస్తు వ్యామోహం ఏ స్థాయికి వెళ్ళిందో, వస్తు వ్యామోహాన్ని బహుళ జాతి సంస్థలు ఎలా ఉపయోగించుకుని ప్రపంచాన్ని శాసిస్తున్నాయో– ఈ 14 వాక్యాల ద్వారా ఈ కవి అసాధారణమైన ముగింపుతో ఒక విస్మయానికి గురి చేస్తాడు.

స్వానుభవం నుంచి సార్వజనీన అనుభవంగా మార్చగలడం, అన్వేషణ నుంచి వాక్యాలను పట్టుకోవడం, కవిత్వం పట్ల విధేయత కలిగి ఉండడం ఈ లక్షణాలు ఈ కవిలో కనిపిస్తాయి. కవిత, కవితో రహస్యం మాట్లాడుతుంది. అది కవి వినాలి. సంభాషించాలి. ఆ మాటల్లోంచి పుట్టిన కవిత పాఠకుడిని కవిత్వంలో పడేస్తుంది. ప్రేమించేలా చేస్తుంది .కవిత్వం, కవి, పాఠకుడు ఈ మూడు ఒక త్రిభుజం.

పాత మూసలను బద్దలు కొట్టడం, చైతన్యపూరిత ఆలోచనలు కలిగి ఉండడం, అక్షరాలను మట్టి ముద్దలుగా చేసి కొత్త బొమ్మలు తయారు చేయగలగడం ... ఇవన్నీ కవిత్వ మాధ్యమాన్ని సృష్టిస్తాయి. కవిత్వ మాధ్యమం ద్వారా కవి పాఠకుడితో మాట్లాడగలగాలి. ఆ మాధ్యమాన్ని కొనసాగించగలగాలి. వస్తువుకి అవసరమైన భాష, కవిత్వ లయను ధ్వంసం చేయని వ్యర్థపదాలు కవిత్వ మాధ్యమంలో భాగంగా ఉంటాయి.

ఈ కవికి మనిషి పట్ల విపరీతమైన ప్రేమ. మానవ సంబంధాల పట్ల గొప్ప ఆరాధన. ఆసరాగా ఉన్న మనిషి దేహం దేవుడు కంటే గొప్పది అని తీర్మానిస్తాడు. కరోనా కాలంలో రాసిన ఓ కవితలో ...

"విషక్రిమిని యుద్ధ క్రిమిని
జయించే
మానవుడే మహోన్నత జీవి
అతడు భూగోళం చుట్టూ అల్లుకున్న
రెండు చేతుల పూల తీగ
ఆమె వెన్నెల విడిచిన శాంతి చంద్రిక.."
(ఆయుధం లేని - పాలపిట్ట, ఏప్రిల్ -20,)

అతను రాసిన 'మమేకం' కవిత అతని కవిత్వానికి కేంద్రకంగా అనిపిస్తుంది. తన కవిత్వం ద్వారా ఈ కవి ఏర్పరచుకున్న లక్ష్యాలు, స్పష్టీకరణలు మనకు ఈ కవితలో దొరుకుతాయి. మనిషికి పువ్వు లక్షణం ఉండాలని చెప్తాడు. బీడు భూముల్ని చిరునవ్వించాలని పిలుపు ఇస్తాడు. జీవితంలో కొన్ని తప్పులు, కొన్ని పొరపాట్లు ఉంటాయి. పశ్చాత్తాపపడాల్సిన తొందరపాట్లు ఉంటాయి. ఒక దయ నుంచి, ఒక క్షమ నుంచి హృదయాలు ఉన్నత స్థితికి చేరతాయని ఆకాంక్షిస్తాడు. ఈ కవితలోనే కుర్చీలన్నీ ఒకటే జాతి అని నిర్ధారిస్తాడు. మనిషి కలవడం కోసమే పుట్టాలని, విడిపోవడం పెద్ద సంగతి ఏమీ కాదని తేల్చి చెప్తాడు. మనిషికి మనిషి దూరం కావడం భారీ తప్పిదమని, ప్రతి వ్యక్తి ఒక ప్రత్యేక సముదాయంగా గుర్తించాలని, సామాజిక గమన సూత్రాలకు ఉదాహరణగా ఇతని కవిత్వం నిలుస్తుంది.

మనిషి బతుకంటేనే విడిపోయిన దేహాలు, హృదయాలు హృదయాలై కలిసిపోవడమే అని 'మనం' అనే కవిత ద్వారా తెలుపుతాడు. ఆ కవిత ముగింపు ఇలా ఉంటుంది.

"అంత తేలిగ్గా మనిషిని వదిలి పోతే ఎట్లా
ఒక దయామయి
ద్వేషరాహిత్య ప్రపంచంలో
మనుషులు ప్రేమ పూలై
గుబాళించకపోతే ఎట్లా
అనుమానపు చీకటికి
సందేహ కిరణాలకి భేదం
ఎరక్కపోతే ఎట్లా
మనిషి అంటేనే మరో మనిషిని వెతుక్కోవటం
వెళ్ళిపోతున్న మనిషిని వెనక్కి పిలవటం"
(కవిత్వం–2018)

అలాగే లోయలోకి, మనుషుల మధ్య, పునర్జీవం, ఖండిత మానవుడు, ఆసరా ... ఇలా అనేక కవితల్లో మానవత్వం, మానవ సంబంధాల పట్ల గొప్ప భావన కనిపిస్తోంది.

ఈ కవిత్వం మొత్తంలో సున్నిత విషయాల పట్ల చలించిపోవడం, సామాన్యుల జీవితాల సంవేదనలను అక్షరీకరించడం గమనించవచ్చు. అంతర్లోకంతో కూడిన ఉద్వేగం, రాజ్యం స్వభావాన్ని, పాలక గణం గుణాల్ని ప్రశ్నించడం లాంటి అవగాహన నుంచి అతను కవిత్వాన్ని నిర్మిస్తున్నాడు. కవితా భావ ప్రసారాన్ని భగ్నం చేసే అన్వయ రాహిత్యం ఈ కవిత్వంలో ఎక్కడా కనపడదు. తాను ఎంచుకున్న వస్తువు పట్ల స్పష్టమైన చూపు, చెబుతున్న వాక్యాల పట్ల నిజాయితీతో కూడిన దక్పథం, కవిత్వ నిర్మాణం పట్ల ఎరుక మనల్ని ఈ కవిత్వం వైపు నడిపిస్తాయి.

ఇతను కవిత్వంలో మరొక అంశం అన్నం పెట్టే రైతుని, ఆ రైతు జీవితాన్ని చిత్రీకరించడం. ఆ రైతు కేంద్రంగా రాసిన కవిత్వంలో అతను వాడిన పదాలు, కవిత్వ వాతావరణం చాలా సహజంగా మనని అల్లుకుంటుంది. మద్దతు, రైతు, గట్టెక్కని మనిషి, ఉసురు, కళాకారుడు, వెన్ను విరిగిన చప్పుడు మొదలైన కవితల్లో అన్నం ముద్దని ఆలింగనం చేసుకున్నాడు. రైతే రాజు మిక్కిలి మోసపూరితమైన శీర్షిక అని, అప్పుల బాధతో రైతు ఆత్మహత్య అనే వాక్యం అతి చెడ్డ వాక్యం అని ప్రకటిస్తాడు.

ఈ కవికి ఉన్న గొప్ప బలం తీవ్రమైన అధ్యయనం. అధ్యయనం ఉన్న కవి ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతాడు. ఆ తెలుసుకున్నతనం మనకు కనిపిస్తూ ఉంటుంది. పఠనానుభవం ఉన్న కవి రాసిన వాక్యం స్పష్టంగా తెలుస్తుంది. పఠనానుభవంలేని కవి డొల్లతనం అతని వాక్యంలో తెలిసిపోతుంది. కవి దర్శనం, అతని పరిభాష కవిత్వ ఔన్నత్యానికి దారి చూపుతుంది.

'ఖండిత మానవుడు' చాలా గొప్ప కవిత. మానవ జీవిత తాత్వికత, మానవ సంబంధాలు, పతనమైన మనిషి గురించి ఈ కవిత సాగుతుంది. రెండు పాదాలు రెండు నేత్రాలు కావడం, కదిలే కొవ్వు కండ, సోమరి సర్పం, చాకిరిపిట్ట, ప్రశంసల గింజలు లాంటి పదబంధాలు కూడా ఈ కవిత్వంలో గమనించవచ్చు. మనిషి ఆనంద నిలయమైన త్యాగధనుడు, ప్రపంచానికి ప్రథమ మిత్రుడు అని ప్రగాఢంగా నమ్మిన కవి నన్నపనేని రవి. ఈ కవి ఫేస్బుక్ వాల్ మీద, విజయవాడ సాహితీ మిత్రులు ప్రచురించిన కవితా వార్షికల్లోనూ 80 వరకు కవితలు దొరుకుతున్నాయి. మానవ వేదన, భావుకత, సాంద్రత కలిగిన కవి రవి. వాడిన కొమ్మల మీద పూలను పూజించే వాక్యాలు రాశాడు. దప్పికగొన్న దేహం మీద నాలుగు భరోసా చినుకులు కురిపిస్తున్నాడు. సెవెంత్ కలర్ కవిత్వాన్ని అందించాడు.

"రాయడం ఒక పని
రాయడం ఒక బీజం
నూరు విత్తనాలవ్వడం
గింజలు వెతుక్కుంటూ
గూట్లో పెట్ట గగనంలోకి లేవడం
చీమలు పూడిపోయిన పుట్టని
మళ్లీ తొవ్వుకోవడం .."
(ప్రక్రియ–15.10.2020)

అవును.. రాయడం చాలా ప్రేమ. అది ప్రపంచాన్ని ప్రేమించే ప్రక్రియ. రాయడం ఒక కళ. ఒక ఎడతెగని ప్రయాణం అని ప్రకటించుకున్న నన్నపనేని రవి కవిత్వ సంపుటి కోసం ఎదురుచూస్తూ ఉన్నాను.

– డాక్టర్ సుంకర గోపాలయ్య
94926 38547

అంతరాంతర జ్యోతిస్సీమల్ని వెలిగించే 'గాజుపూలు !

పుస్తకం

"కొన్ని స్వప్నాలు లెప్పటికీ
కనురెప్పలకు లొంగవు
జీవన ద్రావణమెపుడు
కాలం నాలికలో కుదురుగా వొదగదు.." అంటూ ఒకే పల్లవి కి విభిన్న రాగాలు కూర్చిన అనుభూతుల అక్షర హాలికుడు, కవి మణీందర్ గరికపాటి. కవుల అనుభూతులు కావచ్చు, జ్ఞాపకాలు కావచ్చు, స్వప్నాలు కావచ్చు తమ మనో మందిరాల్లో నిత్యం స్వచ్ఛంగా, తాజాగా, తడితడిగా ఉంటాయ్. తలుచుకుంటే చాలు; దృశ్యాలు దృశ్యాలుగా కళ్ళముందు నిలుస్తాయి. ఈ అనుభూతులు, ఆలోచనలు, ఆనందాలు, దుఃఖాలు, ఆకాంక్షలు, కోరికలు, లోపాలు, తాపాలు ... అన్నీ కూడా కవిత్వంలో భాగం అవుతాయి. కవులు వీటిని దాటుకొని ముందుకు వెళ్ళలేరన్నది వాస్తవం.

ఈయన గాయాలతో మేల్కొన్న హృదయాల్ని పలకరిస్తాడు. బాల్యాన్ని ఎగరేస్తున్న దృశ్యాల్లో సన సన్నని వాన తుంపర్లలో పిల్లల తోటి, పిచ్చుకల తోటి కలిసిపోతాడు. ఒక కొత్త బంగారు పూలలోకంలో బతకాలని కలగంటాడు. వెదురు పొదల్లో కోకిలగా, ప్రకృతి పాటగా అల్లుకోవాలంటాడు కవి మణీందర్. నీది ఎంత అత్యాశయ్యా కవీ.

"నన్నేవరైనా జనారణ్యం నుండి
తరిమేయండి
ఒక కొత్త బంగారు పూలలోకంలోకి..
వనాలపై పాలపిట్టలా
తోపులెంట ఎంత రామచిలకలా
పూల పైన సీతాకోకలా
మొక్కల్లో కొత్త చిగురులా
బతకాలని ఉంది." (పుట: 13)

నింగి నుంచి నేల పైకి వెలుగు వాగు పొంగినట్లుగా వాన వచ్చిందనీ, వానకు చెట్ల ఆకులు ఓణీలు జారిపోతుంటే నిలువెల్లా పరవశించి నాట్యం చేస్తున్నాయంటారు. వాన పట్ల ఎంత మధురమైన భావన?

మరో కవితలో రోడ్డు స్వగతాన్ని ఇలా చెబుతూ.. నన్ను కాసేపు ఏకాంతంగా ఉంచండి. నెలవంక వెలుగులో నేను అభ్యంగన స్నాన మాచరించాలని ఉందంటాడు. జీవితం ఒక ప్రవాహమేనని, దిశల దారులు మార్చుకుంటూ పోవడమే దాని వంతు. యాంత్రిక యానంలో జీవితాన్ని పారేసుకుంటూ ఎవరికి వారు ఏకాకిగా బతకడం కవికి అస్సలు ఇష్టంలేదు.

"కాటుక పిట్ట లాంటి రాత్రి
తడిసి అలసి
తూర్పు దిక్కుకు అభిముఖంగా
రెక్కల్ని ఆరబెట్టుకుంటుంది
పూరెక్కపై నీటి బిందువులో
ఒదిగిన సూర్యుడిని
మోహిస్తుంది తూనీగ
పగలు వెలుగు వెల్లవేసిన దేహాలు
రాత్రిని రాగరంజితం చేస్తాయి." (పుట :27)

ఈ కవితలో రాత్రిని కాటుక పిట్టగా అభివర్ణించడం, సూర్యుణ్ణి పూరెక్కపై ఒదిగించడం .. ఒక అద్భుతమైన అనుభూతి. మరో చోట ఒక నైమిశారణ్యం గురించి చిన్న చిన్న పొట్టి వాక్యాలతో ఆకు కదలదనీ, పిట్ట పాడదనీ, కొమ్మల నిండా ఘనీభవించిన చీకటితో తనదైన అనుభూతుల్ని వివరిస్తాడు.

నూతన సంవత్సర ఆరంభాన్ని కాలం పూసిన దేహంగా ఆహ్వానిస్తాడు. చిర్ర, చిటికెన పుల్లతో డప్పు పైన దరువేస్తుంటే నరాలు రక్త నదులై ప్రవహిస్తాయనీ, పంచ భూతాలు సైతం పంచమ స్వరాలు అలపిస్తాయని అంటాడు.

జ్ఞాపకాల గోడలకు ఘనీభవించిన స్వప్నాలు, కాలం చెక్కిళ్ళపై కన్నీటి గోళాలు వేలాడు తున్నాయ్. నేనెప్పుడూ, ఎవ్వరికీ మోహరిల్లననీ, నా లోపలి ప్రపంచానికి నాకు నేనే సర్వాధికారి నని, నల్లరేగడి నేల రంగుల స్వప్నమనీ, తన్ను తాను ప్రకటించుకుంటాడు కవి. నదిలా ప్రవహిస్తున్న కాలానికి నేను వంతెనలా మిగిలిపోయానంటాడు. కవి తన ఊరి వానను సామూహిక దుఃఖంతో పోల్చుకున్నాడు.

"నిండు గర్భిణి
నిస్సహాయ/ పురిటి నొప్పుల బాధలా ఉంది
చేతికందిన / పంట పాపను
నీటి ఖడ్గంతో
నిలువునా చీల్చిన కడుపు కోతలా .." ఉందంటాడు
"నాగలి నాకు నేర్పిన పాఠం
బతుకంతా పరోపకారం కోసం
పాటుపడమని ...
మట్టి నాకు చెప్పిన వేదం
సహనం వినయ భూషణమని. ..." (పుట : 45)

కాలం ఒక పండిన దేహమని, పుష్పమనీ ఒక్కొక్కటిగా రాలుతున్న పుష్పరేకులే సంవత్సరాలుగా భావిస్తాడు. జీవితమంటే పాయలు పాయలుగా పేనుతున్న జీవితమనీ, అది ఎక్కడ ఏ పురి బలహీనమైనా బతుకు మోకు కూడా బలహీనమైనమౌతుందంటాడు కవి.

జీవితంలో అప్పుడప్పుడైనా మనం నడిచి వచ్చిన పాద ముద్రల్ని వెనుదిరిగి చూసుకోవాలి. నీ నడక నువ్వే నడవాలి. అరువుకాళ్ళ బరువు అవసరం లేదు.

నగరం ఎప్పుడూ బిజీనే. అది తెల్లవార్లూ మెలకువ కెరటాలపైనే తేలియాడుతూ ఉంటుంది. జీవితం మనకు చివరి చరణం కాదనీ, మనం పోషించిన పాత్రలు అలిసిపోతే వాటి కొనసాగింపు వారసులు ఆ జ్ఞాపకాలను బదలాయింపు చేస్తారు.

బతుకు తరువుకు ప్రాణ వసంతం పూయించే వాడే రైతు, ఉపాధ్యాయుడుగా తన పూర్వ విద్యార్థులు మదిలో మెదిలినప్పుడు ఇలా అనుకుంటాడు.. నిజమే గురువు అక్షర దాత.

"నేను ఏటా కొన్ని పావురాలకు
అక్షరాలను పెట్టి సాకుతుంటాను
అవి నా చుట్టూ
కువకువా తిరుగుతూ ఉంటాయి
అల్లరి చేస్తాయి
అమాయక చేష్టలతో
ఆత్మీయ నవ్వులు రువ్వుతాయి
ఎగిరిపోయిన పావురాలన్నీ
వెనక్కు వస్తే బాగుంటుంది
కాలాన్ని కాపలాగా కట్టేసి
ఈ జ్ఞాన కోవెలలోని ఎప్పటికీ ఉండిపోతాను అక్షరాలు మేపుకుంటూ బతికిపోతాను.." (పుట : 75)

గడియారం ముందు కాలం ప్రణమిల్లుతుంది. నిర్నిద్రల రెప్పలకు ఒక్కోసారి చీకటే దాసోహ మంటుంది. కొన్ని ఏకాంత నడకలకు ఉదయాలు పాలనురుగల నవ్వుల్లా ఎదురవుతాయి. వారంలో ఆదివారమంటే ఓ ఎదురుచూపు, ఆ రోజు కోసమే ఆమె, నేనూ, పిల్లలూ పరస్పరం కొత్తగా పరిచయమవుతామంటూ వారాంతపు తన ఫ్యామిలీతో పంచుకునే ఆనంద క్షణాల్ని తలుచుకుంటాడు కవి.

అమ్మను జీవిత భారాన్ని మోసే అట్లాస్‌తో పోల్చడం ఆర్ద్రంగా ఉంది. నాన్నను సమాధిలో కాక తన గుండెల్లో ఊపిరిగా మోస్తున్నానంటాడు. అంతే కాదు; మన చుట్టూ విస్తరించిన ప్రకృతే ఒక మహాద్భుత జీవన కావ్యం అంటాడు. అదివారాల్లో కవిత్వం కోసం వెంపర్లాడుతాడు.

తన కూతురు సాహితిగా గార్ల్స్ హాస్టల్ గురించి రాస్తూ..
"పాపం పిల్లలు చదువుల కొక్కానికి
తల్ల కిందులుగా వెలాడదీయబడే కోళ్లు.." అంటాడు. నగరానికి నడిపించి ఇరానీ చాయ్ రుచి చూపిస్తాడు.

ఇలా మణీందర్ కవితలు చదువుతూ ఉంటే రెప్పలార్చడమే మర్చిపోతాం. గాజుపూలు ఎంత చక్కటి పేరు? పరిమళం, తాజాతనంతో పల్లవించిన అంతర్లోకం గాజుపూల కవిత్వం అనుభూతులకు రెక్కలు తొడుగుతాడు. భావనలో పదచిత్రాలతో పూలమొక్కలు నాటుతాడు. అఫ్సర్ గారన్నట్లు ... కవిత్వం కోసమే రాస్తున్నట్లు అన్పించదు. తనదైన అంతర్లోకంలో లేచివుర్ల పచ్చికలో మంచు బిందువుల్లో మేను వాల్చి నట్లుంటుంది. జీవితం, కాలం, వాన, నగరం, స్వప్నాలు, ఉదయాలు, లోకం, వర్షం వంటి శీర్షికలు పునరుక్తిగా అనిపించినా వేర్వేరు అభివ్యక్తులతో ఆసక్తి కల్గిస్తాయి. కవిత్వంలో ఎక్కడా, అల్పపీడనలూ, ఉప్పెనలు, తుఫానులు విన్పించవ్. ఎగసి పడే తరంగాలుండవ్. నిర్మల ప్రవాహంగా సాగే జీవితం ఉంటుంది. స్వచ్ఛంగా, స్వేచ్ఛగా, వివక్షలు, వైరుధ్యాలు లేని తన లోలోపలి ప్రపంచాన్ని కవితా భాష్యమే మణీందర్ గరికపాటి 'గాజుపూలు' కవిత్వం. ఈ అక్షరాల్లోకి తొంగి చూడండి. తలెత్తలేరు. వాక్యాల వెంట నడవండి, పేగు బంధాలు ప్రేమతో నిన్ను పలకరిస్తాయ్.

– డాక్టర్ రాధేయ

25న ఎన్. గోపి కవితాసంపుటి ఆవిష్కరణ

ప్రముఖ కవి డా. ఎన్. గోపి రచించిన కవితాసంపుటి 'క్రియ ఒక జీవన లయ' ఆవిష్కరణ జూన్ 25 ఆదివారం సాయంత్రం 6 గంటలకు హైదరాబాదులోని రవీంద్ర భారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు)లో జరుగుతుంది. సీనియర్ పాత్రికేయులు కె. రామచంద్ర మూర్తి ఆవిష్కరిస్తారు. డా. వోలేటి పార్వతీశం అధ్యక్షత వహిస్తారు. కిల్లాడ సత్యనారాయణ కృతిని స్వీకరిస్తారు. డా. మామిడి హరికృష్ణ, వంగల హర్షవర్ధన్, డా. ఎస్. రఘు, కుడికాల వంశీధర్ పాల్గొంటారు.

ఎమ్మెస్సార్ స్మారకకథల పోటీ

కీ.శే. మలిశెట్టి సీతారామ్ గారి స్మారకార్థం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఔత్సాహిక రచయితల నుంచి కథలను ఆహ్వానిస్తున్నాం. బహుమతి పొందిన కథలతో బాటు మరి కొన్ని ఎంపిక చేసిన కథలతో 'కథా ప్రపంచం 2023' పుస్తకం ప్రచురించబడుతుంది. మలిశెట్టి సీతారామ్ స్మారక సాహితీ పురస్కారం 2023 విజేత వివరాలు, కథల పోటీ విజేతల వివరాలు సంయుక్తంగా ప్రకటిస్తాం. కథల పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ. 5 వేలు, రూ. 3 వేలు, రూ. 2 వేలు ఉంటాయి. కథలు చేరడానికి చివరి తేదీ : జులై 15, 2023. ఏ ప్రాంతంలోని తెలుగువారైనా ఈ కథల పోటీలో పాల్గొనవచ్చు. కథలు పంపాల్సిన చిరునామా : పలమనేరు బాలాజీ, పలమనేరు రచయితల సంఘం, 6/219 గుడియాత్తం రోడ్, పలమనేరు – 517408, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. వివరాలకు : యుగంధర్ : 93947 82540, శాస్త్రి : 88857 62720

– మలిశెట్టి శ్యామ్ ప్రసాద్,
99850 13234

రచనలకు ఆహ్వానం

ఈ పేజీలో ప్రచురణార్థం రచయితల నుంచి సాహిత్య వ్యాసాలను, సాహిత్య విమర్శలను ఆహ్వానిస్తున్నాం. వ్యాసాలను కంపోజు చేసి పంపేవారు సాఫ్ట్ కాపీని, పిడిఎఫ్‌ని కలిపి పంపాలి. సమకాలీన రచనలపై విమర్శనాత్మక వ్యాసాలకు ప్రాధాన్యం ఉంటుంది. పుస్తకాలను, వ్యాసాలను కింది చిరునామాకు పంపాలి. అక్షరం, ప్రజాశక్తి కార్యాలయం, తాడేపల్లి, అరవిందా స్కూలు దగ్గర, గుంటూరు జిల్లా..
prajasavvadi@gmail.com

మా ఆందోళన రాజకీయ ప్రేరేపితం కాదు

- ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్, రెజ్లర్ సత్యవర్త్ కడియన్
- సాక్షిమాలిక్‌తో రెజ్లర్, బిజెపి నేత బబిత ఫోగట్ ట్విట్టర్ వార్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తమ ఆందోళన రాజకీయ ప్రేరేపితం కాదని ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్, రెజ్లర్ సత్యవర్త్ కడియన్ స్పష్టం చేశారు. లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) ఛీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాతో సహా దేశంలోని అగ్రశ్రేణి రెజ్లర్లు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఇది రాజకీయ ప్రేరేపితమంటూ బిజెపి చేస్తున్న ఆరోపణలపై ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన వీడియోలో ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్, ఆమె భర్త, రెజ్లర్ సత్యవర్త్ కడియన్ మాట్లాడుతూ తమ నిరసన రాజకీయ ప్రేరేపితమైనది కాదని, రెజ్లర్లు ఐక్యంగా లేనందున వేధింపులను ఎదుర్కొన్నప్పటికీ ఏళ్లతరబడి మౌనంగా ఉన్నారని తెలిపారు. సత్యవర్త్ కడియన్ మాట్లాడుతూ "మేము జనవరిలో (జంతర్ మంతర్‌కి) వచ్చాం. బిజెపి నాయకులు మాజీ రెజ్లర్ బబితా ఫోగట్, తీరత్ రాణా ఇక్కడ ఆందోళన చేసేందుకు పోలీసుల అనుమతి తీసుకున్నారు" అని గుర్తు చేశారు. "ఇది కాంగ్రెస్ మద్దతుతో జరుపుతున్న నిరసన కాదు. 10-12 సంవత్సరాలుగా వేధింపులు, బెదిరింపులు కొనసాగుతున్నాయని 90 శాతం మందికి తెలుసు. కొంతమంది రెజ్లర్లు గొంతు పెంచాలని కోరుకున్నారు" అని అన్నారు. తమ పోరాటం డబ్ల్యుఎఫ్ఐ చీఫ్‌పైనే తప్ప ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదని పునరుద్ఘాటించారు. మే 28న తమ పోరాటాన్ని పోలీసుల దౌర్జన్యం విచ్ఛిన్నం చేసిందని కడియన్ అన్నారు. పోలీసుల దౌర్జన్యంపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వచ్చాయని గుర్తు చేశారు. అనుమతి లేకుండా కొత్త పార్లమెంటు భవనం వైపు కవాతు చేయడంతో శాంతిభద్రతలను ఉల్లంఘించినందుకు రెజ్లర్లపై కేసు నమోదు చేశారు. ఖాప్ నాయకులు 'మహిళా సమ్మాన్ మహా పంచాయత్'కు పిలుపునిచ్చారని, తాము ఆ ఆందోళనలో పాల్గొనడంతో పోలీసుల క్రూరత్వాన్ని ఎదుర్కొన్నామని కడియన్ చెప్పారు. "మేము (హరిద్వార్‌)లో పతకాలను గంగా నదిలో కలపాలని నిర్ణయించుకున్నాం. ఒక వ్యక్తి బజరంగ్ చేయి పట్టుకుని ఒక మూలకు తీసుకెళ్లి, చాలా మంది ప్రభావవంతమైన వ్యక్తులతో మాట్లాడేలా చేశారు. పతకాలను గంగానదిలో కలిపివేస్తే హింస జరగవచ్చు. మేము కోచ్‌లు, తల్లిదండ్రులకు పతకాలు ఇచ్చాం" అని తెలిపారు. "ఏం జరిగిందో లేదో అర్థం చేసుకునే స్థితిలో మేము లేము. ఆ సంఘటన తర్వాత, మా వైపు ఎవరు ఉన్నారో, వ్యవస్థలో భాగమైనవారు ఎవరో మాకు తెలియదు. చాలామందిని కలిశాం. ఎవరిని విశ్వసించాలో మాకు తెలియదు. కేంద్ర హోం మంత్రిని కలవమని సలహా ఇచ్చారు. మేము కలిశాం. తమపై ఖాప్ పంచాయతీలకు కోపం వచ్చిందని వస్తున్న పుకార్లు నమ్మొద్దు" అని ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. 11 నిమిషాల నిడివిగల వీడియో చివర్లో, సత్యవర్త్ కడియన్ "మనం ఐక్యంగా లేనప్పుడు వ్యవస్థ ప్రయోజనం పొందుతుంది. మీరు ఏదైనా అన్యాయాన్ని ఎదుర్కొంటే, మీ గొంతు పెంచండి. ఐక్యంగా ఉండండి" అని అన్నారు.

ఐక్యత లేనందునే ఇన్నాళ్లు మౌనంగా ఉన్నాం : సాక్షి మాలిక్

రెజ్లర్లు ఐక్యంగా లేనందునే ఇన్నాళ్లు మౌనంగా ఉన్నామని సాక్షి మాలిక్ తెలిపారు. "మైనర్ తన ప్రకటనను ఉపసంహరించుకోవడం మీరు చూశారు. ఆమె కుటుంబం బెదిరిపోయింది. ఈ రెజ్లర్లు పేద కుటుంబాల నుంచి వచ్చారు. ఒక శక్తివంతమైన వ్యక్తిని ఎదుర్కోవడానికి ధైర్యం చేయడం అంత సులభం కాదు" అని అన్నారు.

బిజెపికి వత్తాసుగా బబిత ట్వీట్లు

బిజెపి నాయకురాలు, రెజ్లర్ బబిత ఫోగట్ ట్విట్టర్‌లో విమర్శలు చేశారు. "నాకు ప్రధానిపైనా, న్యాయ వ్యవస్థపైనా నమ్మకం ఉంది. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నా సహచరులపై నాకు ప్రేమ ఉంది. అందుకే ఈ విషయాన్ని మొదట ప్రధానమంత్రి, హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించాను. వారు మాత్రం కాంగ్రెస్ నాయకులు ప్రియాంకా గాంధీ, దీపేందర్ హుడాలను ఆశ్రయించారు. ఇదంతా కాంగ్రెస్ నాయకులు ఆడిస్తున్న ఆటని అందరికీ అర్థమవుతోంది" అని అన్నారు.

స్వప్రయోజనాల కోసం హేళన చేయొద్దు : సాక్షి

బబిత వ్యాఖ్యలపై రెజ్లర్ సాక్షి మాలిక్ కౌంటర్ ఇచ్చారు. "సహచరులంతా ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటే మీరు ప్రభుత్వం ఒడిలో చల్లగా సేదదీరుతున్నారు. మీ స్వప్రయోజనాల కోసం సహచరులకు ఎటువంటి సాయం చేయకపోగా ఇలా హేళన చేయడం సరికాదు" అని అన్నారు.

స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ విధానాలు రద్దు చేయాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

నియంత్రణ మండలి(ఎపిఇఆర్‌సి) చైర్మన్ చెప్పారని గుర్తుచేశారు. కానీ వివిధ రూపాల్లో వేల కోట్ల భారం ప్రజలపై మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ(ఎంఎల్) నాయకులు జాస్తి కిషోర్ బాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ ఆదా అయ్యే అవకాశం లేదని, సిబ్బందిని కుదించే భాగంలో భాగంగానే అమరుస్తున్నారని చెప్పారు. ఎంసిపిఐ(యు) నాయకులు ఖాదర్ భాషా మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అన్న జగన్ ఇప్పుడే అలానే విద్యుత్ చార్జీలను బాదుతున్నారని అన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి షాడోగా జగన్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ప్రజలకు తెలియకుండానే స్మార్ట్ మీటర్ల పేరుతో వేలకోట్ల భారం మోపుతున్నారని చెప్పారు. ఎస్‌యుసిఐ (యు) నాయకులు బి.ఎస్.అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రజల పరిస్థితులు దిగజారేలా సంస్కరణల పేరుతో ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు సదస్సు ఉద్దేశాన్ని వివరించి వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. ముందుగా విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సదస్సులో పాల్గొనలేకపోయిన ఆర్ఎస్‌పి, ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీలు సదస్సు పిలుపునకు మద్దతునిచ్చాయి.

పలు తీర్మానాలకు సదస్సు ఆమోదం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ప్రతిపాదించిన తీర్మానాలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.సర్దుబాటు చార్జీల విధానమే రద్దు చేయాలని, ట్రూఅప్, సర్దుబాటు చార్జీల వసూళ్లు నిలిపివేయాలని తీర్మానించింది. విద్యుత్ రంగ ప్రైవేటీకరణను ప్రభుత్వాలు విరమించాలని, వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు పెట్టద్దని డిమాండ్ చేసింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఎస్సి,ఎస్టి, బిసి, వృత్తిదారులకు అన్ని రాయితీలు సంపూర్ణంగా అమలు చేయాలని తీర్మానించింది. గృహ వినియోగదారులందరికీ 100 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేసింది. విద్యుత్ పంపిణీ సంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసింది. అదానీతో సహా వివిధ కార్పొరేట్ సంస్థలతో చేసుకున్న అడ్డగోలు విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని తీర్మానించింది. కేంద్రప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విద్యుత్ సంస్కరణలను ఉపసంహరించాలని డిమాండ్ చేసింది. కేంద్ర విద్యుత్ చట్ట సవరణ బిల్లు-2022 ప్రతిపాదనలనుఉపసంహరించాలని తీర్మానించింది. ఈ కోర్కెల సాధనకై ఐక్యంగా ఉద్యమం సాగించాలని పిలుపునిచ్చింది.

2.7 లక్షల ఉద్యోగాలు హుష్

(మొదటిపేజీ తరువాయి)

స్థానంలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) ఉంది. ఇక్కడ 61 వేల 928 మంది కార్మికులను ఇంటికి పంపించే శారు.. సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్‌లో 29 వేల 140 మంది కార్మికులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ)లో 28 వేల 63 పోస్టులు కోతకు గురయ్యా యి. అలాగే ప్రభుత్వ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా (పకపాకి)ని టాటాకు అప్పగించినప్పుడు 27 వేల 985 మందిని లే ఆఫ్ పేరుతో తొలగించారు. మరో పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఒఎన్‌జిసిలో 21 వేల 120 మంది కార్మికులను తొలగించారు. ఈ కోతలు, కుదింపుల మధ్య గత పదేళ్లలో కొన్ని ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలలో నామకా కొన్ని నియామకాలు చేపట్టారు.. ఇందులో ఇండియన్ ఆయిల్ కంపెనీలో 79 వేలు, మహానది కోల్‌ఫీల్డ్‌లో 36 వేల 418, ఆటమిక్ పవర్ కార్పొరేషన్‌లో 22 వేల 235, నార్తర్న్ కోల్‌ఫీల్డ్‌లో 17 వేల 674, హెచ్‌పిసిఎల్ రాజస్థాన్‌లో 16 వేల 422 ఉన్నాయి. వెరసి గత దశాబ్దంలో 2.7 లక్షల మంది ఉద్యోగులు, కార్మికులను తొలగించారు. అయినా, ప్రభుత్వరంగ సంస్థల్లో లాభాలు తగ్గకపోవడం గమనార్హం. ఎలాంటి సామాజిక భద్రత లేకుండా, తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకోవడం ద్వారానే ఇది సాధ్యమైంది. ప్రభుత్వమే ఒక పథకం ప్రకారం ప్రభుత్వరంగ సంస్థల్లోని ఉద్యోగుల సంఖ్యను కుదించి, వాటిని ప్రయివేటుకు అప్పగిస్తున్నదని కార్మిక సంఘాలు ఫిర్యాదు చేశాయి. ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణే ఇదుకు తిరుగులేని ఉదాహరణ అని పేర్కొన్నాయి.. ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణ వల్ల 27 వేల 985 మంది ఉద్యోగాలు పోయాయి. మార్చి 2021 నాటికి 255 కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో 177 లాభదాయకంగా ఉన్నాయని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కిషన్ రావు ఇంతకుముందు పార్లమెంటుకు తెలిపారు. ఐరాస, ఐఎల్ఓ వంటి సంస్థలు కార్మికుల సామాజిక భద్రత కల్పించాలని మొత్తుకుంటున్నా మోడీ సర్కార్ వాటిని బేఖాతరు చేస్తూ, అంబానీ, అదానీ, ఇతర బడా కార్పొరేట్లకు గరిష్ట స్థాయిలో లాభాలు చేకూర్చేందుకు కార్మిక హక్కులపై ఎడాపెడా దాడులకు తెగబడుతున్నది.

అల్పపీడనంగా 'బిపర్‌జోయ్'..

న్యూఢిల్లీ: గుజరాత్ తీరప్రాంత జిల్లాలను అతలాకుతలం చేసిన బిపర్‌జోయ్ తుపాను తాజాగా రాజస్తాన్‌పై ప్రతాపం చూపుతోంది. దీని ప్రభావం కారణంగా రాజస్థాన్, గుజరాత్ పరిసర ప్రాంతాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. బిపర్‌జోయ్ తుపాను ప్రస్తుతం అల్పపీడనంగా మారుతోందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ రాజస్థాన్, ఉత్తర గుజరాత్‌లోని పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

భారత వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్, మత్యుంజయ్ మహాపాత్ర తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం నుంచి బుధవారం వరకు తూర్పు, దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో రుతుపవనాల పురోగతికి ఈ పరిస్థితులు అనుకూలంగా మారుతాయని తెలిపారు. బిపర్‌జోయ్ గుజరాత్‌లోని తీరప్రాంతాల్లో విధ్వంసాన్ని సృష్టించింది ఆ ప్రాంత ప్రజల రోజూవారి జీవనాన్ని స్తంభింపచేసింది. ముఖ్యంగా కచ్ జిల్లాలో ఇది ఎక్కువ అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్‌జోయ్ తుపాను ప్రభావం రుతుపవనాలపై పడింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు గరిష్టంగానే కొనసాగుతుండగా.. వర్షాలు ఇంకా ఆలస్యంగా కురవొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

ఇజ్రాయిల్‌లో మళ్లీ నిరసనల హోరు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. ఈ వినాశకర సంస్కరణలపై అధ్యక్షుడు ఐసాక్ హెరోజ్ ప్రతిపక్షాలతో చర్చలు జరిపారు. బుధవారం ప్రతిపక్ష నాయకులు యాయిర్ లాపిడ్, బెన్నీ గాంట్జ్ ఈ చర్చల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అంటూ, తాము వీటి నుంచి తప్పుకుంటున్నామని ప్రకటించారు. ఆ మరు క్షణం నుంచే వివాదాస్పద న్యాయ సంస్కరణలకు పూర్తిగా స్వస్తి పలకాలంటూ టెల్ అవీవ్‌లో భారీ నిరసన ర్యాలీలు జరిగాయి. నెతన్యాహు ప్రతిపక్షాలను అడ్డుకోవాలని చూస్తున్నారు, మేము ఆయన ఆటలు సాగనివ్వం అని అమీ బ్లూజర్ అన్నారు. అన్ని బిల్లులు (న్యాయ సంస్కరణల్లోని వివిధ నిబంధనలు) ఎప్పుడైనా పేలడానికి సిద్ధంగా ఉన్న బులెట్లలా ఉన్నాయి. వీటిని మార్చకపోతే ఇజ్రాయిల్ ప్రజాస్వామ్యానికి మనుగడే ఉండదు అని టెల్ అవీవ్ న్యాయవాది ఒకరు పేర్కొన్నారు. ఈ బిల్లును ఎలాగైనా పార్లమెంటు ఆమోదం పొందేలా చూస్తామని దీని రూపకర్తల్లో ఒకరైన న్యాయ శాఖ మంత్రి యారివ్ లెవిన్ చెప్పారు. ప్రభుత్వానికి, న్యాయవ్యవస్థకు మధ్య అధికారాల సమతుల్యత కోసమే ఈ మార్పులు అని నెతన్యాహు ప్రభుత్వం నమ్మబలుకుతున్నది. అయితే, ప్రభుత్వ వాదనలో డొల్లతనాన్ని ప్రతిపక్షాలు, న్యాయ నిపుణులు ఎత్తి చూపుతూ, ఈ బిల్లును వెనక్కి తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు.

అమర్నాథ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తే సరిపోదన్నారు. వారి కుటుంబ పోషణ నిమిత్తం భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ ద్వారా విచారణ పూర్తి చేయాలని కోరారు. అమర్నాథ్‌కు తండ్రి లేకపోయినా తల్లి కష్టపడి కూలి పనులు చేస్తూ చదివిస్తుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయని తెలిపారు. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు అధికమయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దిశ బిల్లు తీసకువచ్చాం, శిక్షలు వేస్తున్నాం, బాధితులను ఆదుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా దోషులకు శిక్షపడేలా చూడాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం తరపున పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.మణిలాల్, సిపిఎం నాయకులు కె.శరత్ బాబు, వి.వెంకట్రామయ్య, పి.మనోజ్, బి.సుబ్బారావు, కె.గోపి,కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెలమ నీరే దిక్కు

(మొదటిపేజీ తరువాయి)

సిబ్బంది తేల్చి చెబుతున్నారు. గిరిజనులు గత ఆరు నెలలుగా దశల వారీ ఆందోళనలు నిర్వహించినా, సబ్ కలెక్టర్‌కు, ఐటిడిఎ పిఒకు తెలియచేసినా పాలనా యంత్రాంగం చొరవ చూపించకపోవడం అక్కడి దుస్థితికి అద్దం పడుతోంది.

అభివృద్ధి కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన నిర్వాసితులు

అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసి గత కొన్ని నెలలుగా ప్రతి శుక్రవారమూ సమావేశాలను నిర్వహిస్తున్నారు. కాలనీలో నివసించే గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకుని మినిట్స్ రాసుకున్నారు. గత ఆరు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ పరిష్కారం చూపించకపోవడంతో ఈ నెల 16న నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశాన్ని గిరిజనులు బహిష్కరించారు. ఆ మేరకు గిరిజనులు సంతకాలు చేసి పంపించారు. ఈ పరిణామంతో బోర్లు మరమ్మతులు చేస్తామంటూ అధికారులు ఎట్టకేలకు సమాధానం ఇచ్చారు. నాలుగు రోజులు గడిచినా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. పోలవరం పునరావాస కాలనీల్లో 25 రకాల వసతులు, సౌకర్యాలు కల్పించాలనే నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పేపర్లు దాటి ఆచరణకు నోచుకోలేదు. మరోవైపు ఆర్ అండ్ ఆర్ నిధులు, ఐటిడిఎ నిధులు ఖర్చు చేసే అవకాశాలు ఉన్నా అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు.

దాహార్తికి... చెలమ నీరే దిక్కు

గతేడాది ఆగస్టులో ఈ కాలనీకి వచ్చాము. అప్పటి నుంచీ తాగునీటికి అవస్థలే. మోటార్లు పని చేయడం లేదు. బాగు చేస్తామంటున్నారు. చేయడం లేదు. మా ఇంట్లో ఐదుగురు కుటుంబ సభ్యులం ఉన్నాము. బట్టలు ఉతుకునేందుకు, వంటకు, స్నానాలతో పాటు తాగేందుకు చెలమ నీరే మాకు దిక్కవుతోంది.

-నడిపూడి వెంకటలక్ష్మి, నేలదోనెలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ

పంచాయతీ నిధులున్నా ఖర్చు చేయలేని దుస్థితి

కొండమొదలు పంచాయతీలో సుమారు రూ.10 లక్షల నగదు ఉన్నట్లు ఇటీవల అధికారులు తెలిపారు. ఈ పంచాయతీ దేవీపట్నం మండలంలో ఉంది. ప్రస్తుతం మా పునరావాస కాలనీ గంగవరం మండలంలో ఉంది. ఆ నిధులు ఇక్కడ ఖర్చు చేస్తే ఆడిట్‌లో టెక్నికల్ సమస్యలు వస్తాయని చెబుతున్నారు. ఉన్నతాధికారులకు రాతపూర్వక హామీలు ఇవ్వాలని పలుమార్లు కోరాం. ఖర్చు చేయండి అని మౌఖికంగా చెబుతున్నారు. పంచాయతీ సిబ్బంది ఇబ్బందులు వస్తాయని వెనకడుగు వేస్తున్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు అధికారులు చొరవ తీసుకోవాలి. సమస్య పరిష్కరించాలి.

-వేట్ల విజయ, సర్పంచ్, కొండమొదలు పంచాయతీ

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 22.06.2023, 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos: GUNTUR (GNR)- 1954131, 1976774

For more details, please contact : **Mr. JAPA ASHOK REDDY - 9848162782**

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 22.06.2023, 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.

Loan Nos: KHAMMAM (KHM) - 1996198, 1958882, 2001047, 1975351, 1994778, 2000353, 1939439, 2014319, 1938285, 2015400, 1990996, 1975890, 2002053, 1973308, 1993308, 1990787, 2027068.

For more details, please contact : **Mr. JAPA ASHOK REDDY - 9848162782**

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేరుగలది)
IDFC FIRST Bank
CIN : L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 7వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000/ ఫ్యాక్స్ : +91 44 4564 4022.
అధీకృత అధికారి: శ్రీ ఎన్ రాజేందర్/ సంప్రదించు నెంబరు: **8093772119.**

అనుబంధం-4-A (రూల్ 8(6) ప్రొవిజన్ చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేరుగలది** యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినది, దానిని **మెసర్స్ అమరావతి సూపర్ మార్కెట్, ముప్పళ్ల అనిల్ కుమార్, ముప్పళ్ల వేణుమాధవి, భావన స్వరూపరాణి, భావన శ్రీనివాస రావు** నుండి **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌కు** బకాయిన్న **25.04.2022** నాటికి **రూ.1,13,02,236/-** మొత్తాల రికవరీ కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రాతిపదికన" **26-07-2023**న విక్రయించబడును. **రిజర్వు ధర రూ.17,748,500.00/-** (రూపాయలు ఒకకోటి డెబ్బైఏడు లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందలు మాత్రమే) మరియు **ధరావత్తు రూ.17,74,850/-** (రూపాయలు పదిహేడు లక్షల డెబ్బైనాలుగు వేల ఎనిమిది వందల యాభై మాత్రమే) గా ఉంటుంది.

ఆస్తి యొక్క షెడ్యూలు

ఆస్తి-1

ఐటం-1: కొలకూరు గ్రామం, హాఫ్‌పేట్ గ్రామపంచాయతీ, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర వద్దగల డోర్ నెం.323లోని ఎక 0-05 సెంట్లు లేదా 2420చ.గ.ల విస్తీర్ణపు నివాసిత స్థలం యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** తూర్పు: ఉమ్మడి దారి, పడమర: వల్లూరు శ్రీనివాస రావు స్థలం, ఉత్తరం: సోమరౌతు వీరయ్య స్థలం, దక్షిణం: ఇరిగేషన్ కెనాల్.

ఐటం-2: కొలకూరు గ్రామం, హాఫ్‌పేట్ గ్రామపంచాయతీ, దుగ్గిరాల సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర వద్దగల డోర్ నెం.323లోని 115.5చ.గ.లు (96.57చ.మీ.ల) విస్తీర్ణపు నివాసిత స్థలం యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** తూర్పు: నల్లూరి బిక్షపతి స్థలం, పడమర: సోమరౌతు వీరయ్య స్థలం, ఉత్తరం: గుంటూరు రోడ్డు, దక్షిణం: భావన స్వరూప రాణి స్థలం.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్** వెబ్‌సైట్ అనగా., www.idfcfirstbank.com లో ఇవ్వబడిన లింక్‌ను పరిశీలించండి.

తేది: 19-06-2023

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేరుగలది)

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భారత ప్రభుత్వ రంగ సంస్థ
భారతీనగర్ బ్రాంచి : డి.నెం. 54-15-9/1, సర్వీసు రోడ్డు, భారతీనగర్, రింగ్‌రోడ్డు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520008
E-mail:bharathinagar@unionbankofindia.com

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారులు / కో అప్లికెంట్స్ : 1) శ్రీమతి గ్రంధి అనురాధ, శ్రీ గ్రంధి శివరామ చక్రవర్తి, జివి & కం. చార్టర్డ్ అకౌంటెంట్, అకౌంట్స్ మరియు ఆఫీస్ మేనేజర్, ఫ్లాట్ నెం. 1005, మినార్ అపార్ట్‌మెంట్స్, డెక్కన్ టవర్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ - 500029. లేదా **2) శ్రీమతి గ్రంధి అనురాధ,** శ్రీ గ్రంధి శివరామ చక్రవర్తి, ఫ్లాట్ నెం. 8417, జనప్రియ మెట్రోపొలీస్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500018. లేదా **3) శ్రీమతి గ్రంధి అనురాధ,** శ్రీ గ్రంధి శివరామ చక్రవర్తి, ఫ్లాట్ నెం. 503, 4వ అంతస్తు, వైశాలి ఎన్‌క్లేవ్, బైపాస్ రోడ్డు, గ్యాస్ గోడౌన్ దగ్గర, కంకిపాడు గ్రామం & పంచాయితీ, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా, ఎపి - 521151

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 20-09-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 24-04-2023న** అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. రిజర్వు ధర రూ. 19,65,000/- (అక్షరాలా పంథొమ్మిది లక్షల అరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 20-09-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. [Right of redemption is available as per section 13(8) of the Act]

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్ -ఎ : కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, కంకిపాడు గ్రామం & పంచాయితీ, సబ్ డివిజన్ తర్వాత ఆర్.ఎస్.నెం. 75/1బి & 82/1సి వద్ద మొత్తం 4694.8 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు అవిభక్త లేదా పేర్కొనబడని వాటా 46.94 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మాత్రమే. **హద్దులు : తూర్పు :** బాయన వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** ఎస్. కమల కుమారి గారి భూమి కొంత వరకు మరియు బి. వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **పడమర :** 200 అ॥ వెడల్పు బై పాస్ రోడ్డు, **ఉత్తరం :** ఈ ఆస్తికి మరియు ఇతరుల ఆస్తికి చెందిన పంట కాలువ

షెడ్యూల్ -బి : ప్లాటుతో ఉన్న ప్లింత్ ఏరియా 756 చ॥అ॥లు, కామన్ ఏరియా 167 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు తో కలిపి వైష్ణవి ఎన్‌క్లేవ్ నందు 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 503కి చెందిన కామన్ హక్కులు, వాటర్, డ్రైనేజ్, పాసేజ్ మరియు మెట్లు మొ॥ సౌకర్యాలతో సహా. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్ మరియు శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము

తేది : 31-05-2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భారత ప్రభుత్వ రంగ సంస్థ
భారతీనగర్ బ్రాంచి : డి.నెం. 54-15-9/1, సర్వీసు రోడ్డు, భారతీనగర్, రింగ్‌రోడ్డు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520008
E-mail:bharathinagar@unionbankofindia.com

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారులు / కో అప్లికెంట్స్ : 1) శ్రీ ఓలేటి వెంకట శ్రీనివాస కుమార్, డి.నెం. 20-100(2-1), జడ్‌పిహెచ్ స్కూల్ ఎదురు, ఆకివీడు, పశ్చిమగోదావరి జిల్లా, ఎపి - 534235. లేదా **2) శ్రీ ఓలేటి వెంకట శ్రీనివాస కుమార్,** తండ్రి : వెంకట సుబ్బయ్య, బ్లూ పార్క్ సీ ఫుడ్స్, జోలపాలెం, ఎస్‌విఆర్ టవర్స్, 4వ అంతస్తు, భీమవరం జిల్లా, పశ్చిమ గోదావరి, ఎపి - 534202. లేదా **3) శ్రీ ఓలేటి వెంకట శ్రీనివాస కుమార్,** ఫ్లాట్ నెం. 511, 4వ అంతస్తు, వైశాలి ఎన్‌క్లేవ్, బైపాస్ రోడ్డు, గ్యాస్ గోడౌన్ దగ్గర, కంకిపాడు గ్రామం పంచాయితీ, కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, ఎపి - 521151

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 19-01-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 24-04-2023న** అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. రిజర్వు ధర రూ. 19,65,000/- (అక్షరాలా పంథొమ్మిది లక్షల అరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 19-01-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. [Right of redemption is available as per section 13(8) of the Act]

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్ -ఎ : కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, కంకిపాడు గ్రామం & పంచాయితీ, సబ్ డివిజన్ తర్వాత ఆర్.ఎస్.నెం. 75/1బి & 82/1సి వద్ద మొత్తం 4694.8 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు అవిభక్త లేదా పేర్కొనబడని వాటా 46.94 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మాత్రమే. **హద్దులు : తూర్పు :** బాయన వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** ఎస్. కమల కుమారి గారి భూమి కొంత వరకు మరియు బి. వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **పడమర :** 200 అ॥ వెడల్పు బై పాస్ రోడ్డు, **ఉత్తరం :** ఈ ఆస్తికి మరియు ఇతరుల ఆస్తికి చెందిన పంట కాలువ

షెడ్యూల్ -బి : ప్లాటుతో ఉన్న ప్లింత్ ఏరియా 756 చ॥అ॥లు, కామన్ ఏరియా 167 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు తో కలిపి వైష్ణవి ఎన్‌క్లేవ్ నందు 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 511కి చెందిన కామన్ హక్కులు, వాటర్, డ్రైనేజ్, పాసేజ్ మరియు మెట్లు మొ॥ సౌకర్యాలతో సహా. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్ మరియు శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము

తేది : 31-05-2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భారత ప్రభుత్వ రంగ సంస్థ
భారతీనగర్ బ్రాంచి : డి.నెం. 54-15-9/1, సర్వీసు రోడ్డు, భారతీనగర్, రింగ్‌రోడ్డు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520008
E-mail:bharathinagar@unionbankofindia.com

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారులు / కో అప్లికెంట్స్ : 1) శ్రీ నల్లా సురేంద్రనాథ్, డి.నెం. 26-11-19, హింది వీధి, గాంధీనగర్, విజయవాడ, ఎపి - 520003. లేదా **2) శ్రీ నల్లా సురేంద్రనాథ్,** ఫ్లాట్ నెం. 403, 3వ ఫ్లోర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, బైపాస్ రోడ్డు, గ్యాస్ గోడౌన్ దగ్గర, కంకిపాడు వీధి, కృష్ణా జిల్లా, ఎపి - 522501

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 19-01-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 24-04-2023న** అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. రిజర్వు ధర రూ. 18,41,000/- (అక్షరాలా పద్దెనిమిది లక్షల నలభై ఒక్క వేయి మాత్రమే)

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 19-01-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. [Right of redemption is available as per section 13(8) of the Act]

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్ -ఎ : కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, కంకిపాడు గ్రామం & పంచాయితీ, సబ్ డివిజన్ తర్వాత ఆర్.ఎస్.నెం. 75/1బి & 82/1సి వద్ద మొత్తం 4694.8 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు అవిభక్త లేదా పేర్కొనబడని వాటా 46.94 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మాత్రమే. **హద్దులు : తూర్పు :** బాయన వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** ఎస్. కమల కుమారి గారి భూమి కొంత వరకు మరియు బి. వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **పడమర :** 200 అ॥ వెడల్పు బై పాస్ రోడ్డు, **ఉత్తరం :** ఈ ఆస్తికి మరియు ఇతరుల ఆస్తికి చెందిన పంట కాలువ

షెడ్యూల్ -బి : ప్లాటుతో ఉన్న ప్లింత్ ఏరియా 756 చ॥అ॥లు, కామన్ ఏరియా 167 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు తో కలిపి వైష్ణవి ఎన్‌క్లేవ్ నందు 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 403కి చెందిన కామన్ హక్కులు, వాటర్, డ్రైనేజ్, పాసేజ్ మరియు మెట్లు మొ॥ సౌకర్యాలతో సహా. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము

తేది : 31-05-2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భారత ప్రభుత్వ రంగ సంస్థ
భారతీనగర్ బ్రాంచి : డి.నెం. 54-15-9/1, సర్వీసు రోడ్డు, భారతీనగర్, రింగ్‌రోడ్డు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి - 520008
E-mail:bharathinagar@unionbankofindia.com

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారులు / కో అప్లికెంట్స్ : 1) శ్రీ ఓలేటి వెంకట శ్రీనివాస కుమార్, డి.నెం. 20-100(2-1), జడ్‌పిహెచ్ స్కూల్ ఎదురు, ఆకివీడు, పశ్చిమగోదావరి జిల్లా, ఎపి - 534235. లేదా **2) శ్రీ ఓలేటి వెంకట శ్రీనివాస కుమార్,** తండ్రి : వెంకట సుబ్బయ్య, బ్లూ పార్క్ సీ ఫుడ్స్, జోలపాలెం, ఎస్‌విఆర్ టవర్స్, 4వ అంతస్తు, భీమవరం జిల్లా, పశ్చిమ గోదావరి, ఎపి - 534202. లేదా **3) శ్రీ ఓలేటి వెంకట శ్రీనివాస కుమార్,** ఫ్లాట్ నెం. 511, 4వ అంతస్తు, వైశాలి ఎన్‌క్లేవ్, బైపాస్ రోడ్డు, గ్యాస్ గోడౌన్ దగ్గర, కంకిపాడు గ్రామం పంచాయితీ, కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, ఎపి - 521151

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 19-01-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 24-04-2023న** అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. రిజర్వు ధర రూ. 19,65,000/- (అక్షరాలా పంథొమ్మిది లక్షల అరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 19-01-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. [Right of redemption is available as per section 13(8) of the Act]

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్ -ఎ : కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, కంకిపాడు గ్రామం & పంచాయితీ, సబ్ డివిజన్ తర్వాత ఆర్.ఎస్.నెం. 75/1బి & 82/1సి వద్ద మొత్తం 4694.8 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు అవిభక్త లేదా పేర్కొనబడని వాటా 46.94 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము మాత్రమే. **హద్దులు : తూర్పు :** బాయన వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **దక్షిణం :** ఎస్. కమల కుమారి గారి భూమి కొంత వరకు మరియు బి. వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **పడమర :** 200 అ॥ వెడల్పు బై పాస్ రోడ్డు, **ఉత్తరం :** ఈ ఆస్తికి మరియు ఇతరుల ఆస్తికి చెందిన పంట కాలువ

షెడ్యూల్ -బి : ప్లాటుతో ఉన్న ప్లింత్ ఏరియా 756 చ॥అ॥లు, కామన్ ఏరియా 167 చ॥అ॥లు, పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు తో కలిపి వైష్ణవి ఎన్‌క్లేవ్ నందు 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 520కి చెందిన కామన్ హక్కులు, వాటర్, డ్రైనేజ్, పాసేజ్ మరియు మెట్లు మొ॥ సౌకర్యాలతో సహా. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్ మరియు శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము

తేది : 31-05-2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కొత్త పుస్తకాలు

కొత్త పుస్తకం వాసన వస్తుంది
బుడత తల్లికి బువ్వ లాగా
చిట్టి చేతులతో స్పర్శిస్తుంటే
మట్టి వాసనే కమ్ముకుంది మనసులో...

తెలుగు వాచకం ఆకర్షించే
అమ్మ పలుకులందులో వినిపించే
అందమైన బొమ్మలు చూసి
చిన్నారి కళ్ళు మిరిమిట్లు గొలిపే...

పుస్తకం నిండా రంగుల చిత్రాలే
ముఖచిత్రమే మురిపెము గొలిపే
వర్ణమాలే ఆకాశపు నక్షత్రములాగా
నిర్మలమైన మనసులు సుస్థిరం పొందే....

అమ్మ పదమే అమృతమై
ఆవు పాల లాగా బలమును చేకూర్చే
అచ్చులై ఆయువు పోస్తూ
హల్లులో ఆనందం పంచుతూ
ఉభయాక్షరాలతో కలిసి తిరుగుతూ
ఓనమాలు జ్ఞానదారి చూపించే..

గుణింతాలు గుణాలు నేర్పించే
ఒత్తులు జీవితానికి అర్థం వివరించే
వ్యాకరణం వికారాన్ని తొలగించే
తెలుగు పదాలే మాధుర్యం కురిపించే...

బాల్యపు భవిత చందనమై వ్యాపించే
చేతిలో పుస్తకం చిరుగాలై పలకరిస్తే
చిన్న మనసులో జ్ఞానపు వాసన పులకించే..

- కొప్పుల ప్రసాద్
98850 66235



బొమ్మ గీయండి!

చిన్నారులూ , ఈ రోజు బాతుపిల్ల బొమ్మ గీయడం నేర్చుకుందాం. ఈ బొమ్మలో ఇచ్చిన అంకెల ఆధారంగా బొమ్మ గీయండి.

నేను గీసిన బొమ్మ



- చల్లా దివ్యశ్రీ,
1వ తరగతి,
వివేకానంద హై స్కూలు,
పాలకొండ,
పార్వతీపురం
మన్యం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మగ్గంపై మహాద్భుతాలు చేసింది ..!

రాజీబెన్ వంకర్‌కు చదువుకోవడం ఇష్టం. ఇంట్లో అధిక సంతానం కారణంగా ఆమె చదువు ఒకటో తరగతితో ముగిసింది. బాల్యంలో పెళ్లి ఆమె ఆశలను చంపుకునేలా చేసింది. ముగ్గురు పిల్లల తల్లిగా బాధ్యతల్లో ఉండగా... భర్త మరణం మరింత కుంగదీసింది. మనోబలంతో వేసిన అడుగు ఆమెను వ్యాపారవేత్తగా మార్చింది. అప్‌సైక్లింగ్ చేసిన చెత్త ప్లాస్టిక్‌ను మగ్గంపై నేసి బ్యాగులు, పండ్ల బుట్టలు, కిరాణా సంచులు... రకరకాల ఉత్పత్తులను తయారు చేస్తుంది. ఈ అరుదైన కళలను తోటి మహిళలకు నేర్పించి వారికి ఉపాధి మార్గం కల్పించింది. రాజీబెన్ జీవితంలో అడుగడుగునా సవాళ్లను ఎదుర్కొని ఎదిగిన తీరు తన మాటల్లోనే విందాం.

'మాది గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలోని భుజ్‌లోని కోటయ్ గ్రామం. మా అమ్మనాన్నలకు ఆరుగురు ఆడపిల్లలం, ఒక అబ్బాయి. 'ఆడపిల్ల అంటే ఇంట్లోనే ఉండి పనిచేసే మనిషి' అనే అభిప్రాయం ఉన్న కుటుంబం మాది. ప్రభుత్వ స్కూల్లో చదువుకునే అవకాశం ఉన్నా పంపలేదు. నాకేమో చదువు అంటే ఇష్టం. ఎలాగైనా స్కూలుకు వెళ్లి చదువుకోవాలన్న ఆశ ఉండేది. ఇంట్లో చెప్పకుండా స్కూలుకు వెళ్లేదాన్ని. కొన్ని రోజుల పాటు నా కదలికలు గమనించిన అమ్మ నన్ను కొట్టింది. వ్యవసాయాధారిత కుటుంబం కావడంతో నిత్యం పొలాల్లోనే గడిపేవాళ్లం. వర్షాకాలంలో మాత్రమే పనులు సాగేవి. మిగిలిన రోజుల్లో ఇంట్లోనే ఖాళీగా ఉండేవాళ్లం. అలా ఉండటం ఇష్టం లేక పన్నెండేళ్ల వయస్సులో మా బంధువుల దగ్గర మగ్గం వర్క్ నేర్చుకోవడానికి వెళ్లా. అదీ ఇష్టం లేక నాన్న అడ్డు చెప్పారు. ఆ బంధువు వాదించి నాకు ఆ విద్య నేర్పించాడు. అదే నా జీవితాన్ని మలుపు తిప్పుతుందని ఊహించలేదు.

ఊహించని మలుపు

నాలుగేళ్ల పాటు వర్షాలు లేక ఊహించని కరువు ఏర్పడింది. అప్పు చేసి ఇల్లు గడిపాడు నాన్న. తిరిగి డబ్బులు ఇవ్వలేదని అవమానించారు. చేసేదిలేక నాన్న నన్ను మగ్గం వర్క్ చేయమని పురమాయించాడు.

వాటితో కొంచెం ఇంట్లో తిండి గింజలు కొనుక్కోగలిగాం. మగ్గం నేయడం చెల్లెళ్లకూ నేర్పించా. కొంచెం డబ్బులు కూడుతున్నాయి అనుకునే లోపే నాకు పెళ్లి చేశారు. ఆర్థికంగా స్థిరపడాలన్న నా కోరిక వినిపించుకోలేదు. ఇంటికి పెద్ద కోడలను కావడంతో ఇంటి బాధ్యత నాపై పడింది. అందరూ పనులకు వెళితే వాళ్లకు వండి పెట్టడమే సరిపోయేది. కొన్నాళ్లకు ముగ్గురు బిడ్డల తల్లినయ్యా. పిల్లలు ఎదిగారు. వారిని బాగా చదివించాలన్న పట్టుదలతో ఉండేది. ఈ క్రమంలో పిడుగులాంటి సంఘటన నా జీవితంలో చోటుచేసుకుంది. భర్త మరణం నన్ను మానసికంగా కుంగదీసింది. పిల్లలూ తండ్రి లేడని దిగులు వేసుకున్నారు. వారి ముఖాల్లో తిరిగి ఆనందం చూడాలనుకున్నా. దుఃఖాన్ని దిగమింగా. ధైర్యాన్ని కూడగట్టుకుని పిల్లల్ని తీసుకుని అక్క ఇంటికి దగ్గర్లో నివాసం ఉన్నా. అక్కడా ఒంటరి మహిళగా వేదింపులకు గురయ్యా. అవమానాలు ఎదుర్కొన్నా. అందుకే ఎవరి దగ్గరా కూలి పనికి వెళ్లకుండా మగ్గం నేయడం ప్రారంభించా. కాని ఎవరూ వర్క్ చేయించుకునేందుకు ముందుకు వచ్చేవారు కాదు. దాంతో ఇల్లు కష్టంగా గడిచింది.

చెత్త ప్లాస్టిక్‌తో పనా? అన్నారు

పన్నెండేళ్ల క్రితం... హస్తకళల్లో నైపుణ్యం ఉన్న ఖమీర్‌లో నివాసం మార్చా. అక్కడ మగ్గం వర్క్ వేగంగా వేయడం ఎలాగో నేర్పించారు. మగ్గం నేస్తున్నప్పుడు ఆలోచనలు పక్కకు వెళ్లకూడదు. చేతులు, కాళ్ల నొప్పులు పుడతాయి. కష్టమైనా శ్రమించా. ఓసారి ఖమీర్‌కు డిజైనర్ హేతల్ వచ్చారు. ఆయన పనికిరాని ప్లాస్టిక్‌తో మగ్గం నేయడంపై చర్చించారు. అది నాకు ఆసక్తిగా అనిపించింది. నా చుట్టూ ఉన్న వారు 'చెత్త ప్లాస్టిక్'తో పని ఏంటి? అని వెక్కిరించారు. కొంతమంది అయితే నవ్వారు కూడా. అయినా నా మనసుకు నచ్చిన పని చేయాలనిపించింది. పర్యావరణ మేలుచేసే ఈ పనిపట్ల ఆసక్తి ఏర్పడింది. ఇంకాస్త ముందుకు వెళ్లి పని విధానం నేర్చుకున్నా. వర్క్‌షాపులకు హాజరయ్యా. చెత్త ప్లాస్టిక్‌ను దారాలుగా మార్చి, మగ్గం మీద నేసి రకరకాల ఉత్పత్తులను తయారుచేయడం నేర్చుకున్నా. వాటిని ఎగ్జిబిషన్లలో పెట్టాం. మంచి స్పందన వచ్చింది. అప్పుడూ ఎన్నో విమర్శలు. ఎక్కడకు వెళు తుంది? ఏం చేస్తుంది? అంటూ ఆరాలు తీసేవారు. అవేమి పట్టించుకుండా నా పని మీద దృష్టి పెట్టా.

తోటి మహిళలకు ఉపాధి

ఊరికి వచ్చాక పొరుగువారి నుంచి పడేసిన ప్లాస్టిక్ సంచులను సేకరించా. వాటిని కడిగి, రెండు రోజులు ఎండబెట్టి, పొడుగ్గా కత్తిరించా. ప్లాస్టిక్ షీట్లను తయారు చేయడానికి మగ్గాన్ని ఉపయోగించాం. అలా ప్లాస్టిక్ షీట్లు చేసి బ్యాగులు, బాక్సులు, పర్సులు, కూరగాయల బుట్టలు, పండ్ల బుట్టలు, పూలబుట్ట సుమారు 20 రకాల వస్తువులు తయారుచేశాం. ఈ వస్తువులకు బ్రాండ్ పేరు పెట్టలేదు. అయినా కళాత్మకంగా డిజైన్లతో తయారు చేసిన వస్తువులను చూసి అందరూ మెచ్చుకుంటున్నారు. ఈ పనిలో నైపుణ్యం సంపాదించి నా తోటి మహిళలకు పని నేర్పించి ఉపాధి మార్గం చూపా. నాలుగేళ్ల క్రితం మేమంతా ఓ బృందంగా ఏర్పడి వస్తువులు చేస్తున్నాం. పర్యావరణానికి మేలుచేసే వస్తువులుగా.. దేశంలో చాలా చోట్లా ఎగ్జిబిషన్లలో ప్రదర్శించా. వీటిని చూసి ప్రభుత్వ అధికారులూ మెచ్చుకున్నారు. రాష్ట్రపతి అవార్డు విజేత, స్వచ్ఛ్ సుజల్ శక్తి సమ్మాన్ అవార్డులు అందుకున్నా. చదువుకోకపోయినా లండన్ వెళ్లి మరీ మా వస్తువులను అమ్ముతున్నా. చాలా సంతోషంగా ఉంది. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉండాలి.' అంటారు.

ఆర్థిక విషయాలు పిల్లలకూ చెప్పండి ..!

చదువుకునే యుక్త వయస్సు పిల్లలకు ఆర్థిక విషయాలు చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందంటున్నారు నిపుణులు. దాంతో పాటు పొదుపు చేయడం కూడా నేర్పించాలి. డబ్బు విలువ తెలుసుకునేలా చేయడం చాలా ముఖ్యం. తల్లిదండ్రులకు ఆర్థిక పాఠాలు బోధించాలంటే కొంచెం కష్టమే! కానీ, నేర్పుగా చెప్పకపోతే భవిష్యత్తులో ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తోందంటున్నారు ఆర్థిక నిపుణులు.

❖ తల్లిదండ్రులకు ఆస్తి, ఆదాయం, జీతం ఎంత ఉంటుందో పిల్లలకు పెద్దగా అవగాహన ఉండదు. దాంతో పిల్లలుగా వారు చూసిందల్లా కావాలనుకోవడం, దాన్ని తల్లిదండ్రులుగా మీరు కొనిపెట్టాలని కోరుకోవడంలో తప్పు లేదు. అందుకే వారికి ఇంటి ఆర్థిక విషయాలు తెలియజేయాలి.

❖ మీ ఇంట్లో నెలకు ఎంత ఖర్చు అవుతుంది? ఆదాయం ఎంత వస్తుంది వంటివి చర్చించాలి. అవసరమైతే వారి చేత లెక్కలు వేయించాలి. అప్పుడే వారికి ఇంటి ఆర్థిక పరిస్థితి తెలుస్తుంది. ఇంటి బడ్జెట్‌లో వారి కోసం ఎంత ఖర్చు పెడుతుంది. సినిమాలు, షాపింగ్, ఫాస్ట్ ఫుడ్ అన్నీ ఖర్చులను రాయమని వారిని అడగండి. వారానికొకసారి దాన్ని సరిచూసుకోమని గుర్తు చేయండి. అప్పుడే ఏది అవసరం, అనవసరమైనవో వారి ఆలోచించి ఖర్చు పెడతారు.

❖ ఇంట్లో ముఖ్యమైన నెలవారీ బిల్లులను కరెంట్, టీవీ, పాలు, ఈఎంఐలు, కిరాణా సరుకులు వారిచేత కట్టించండి. దాంతో ఇంట్లో ప్రతినెలా ఎంత ఖర్చు అవుతుందో తెలుస్తుంది. అప్పుడే ఏది కొనుగోలు చేయాలి? చేయకూడదో ఎదిగేకొద్దీ అర్థమవుతోంది.

❖ స్నేహితులతో బెట్టింగ్‌లు, ఇంటర్‌నెట్‌కు, స్నేహితులతో పార్టీల కోసమని పెట్టే ఖర్చు విషయాలపై విపులంగా చెప్పండి. వాటివల్ల ఇంట్లో ఆర్థిక ఇబ్బందులను గుర్తు చేయండి. అంతేకాదు... నెలకు కొంత డబ్బును వారి చేతికే ఇచ్చి పొదుపు ఖాతాల్లో జమ చేయమని చెప్పండి. ఇటువంటి చర్యలు వారి తప్పకుండా మార్పును తీసుకొస్తాయంటున్నారు ఆర్థిక నిపుణులు.

ఏవీ, బాలల చిత్రాలు?

పిల్లల అభివృద్ధి కేవలం పాఠశాల విద్య, పుస్తకాలు, క్రీడలపైనే ఆధారపడి ఉండదు. విహారయాత్రలు, చలనచిత్రాలు కూడా పిల్లల అభివృద్ధికి సహాయపడతాయి. పుస్తకాల ద్వారా బోధించలేని ముఖ్యమైన జీవిత పాఠాలను చిత్రాల ద్వారా అందించవచ్చు. అందుకే మానసిక అభివృద్ధికి వినోదాత్మకమైన విద్యాపరమైన చలనచిత్రాలు చాలా అవసరం. కానీ, ఈ విషయంలో టాలీవుడ్‌లో తగిన కృషి జరగటం లేదు. ఈ వేసవిలో పిల్లలను దృష్టిలో పెట్టుకుని దర్శకుడు, రచయిత శివ ప్రసాద్ యానాల 'విమానం' అనే చిన్న తెలుగు సినిమా విడుదల చేశారు.



'విమానం'లో పిల్లల ఇష్టాల కోసం తండ్రి, చుట్టూ ఉన్న సమాజం ఎంత కృషి చేస్తుందో చెప్పారు. ప్రేక్షకుల్లో ఆసక్తి రేకించారు. అసలు విమానం అంటే ఇష్టం ఉండని పిల్లలంటూ ఉండరు. ఈ కామన్ పాయింట్‌తో కథను ఎంచుకున్నారు దర్శకుడు. ఆకాశంలో విమానం పోతుంటే ఏదో తెలియని ఆనందంతో చూస్తారు. అదో ఎమోషన్. అది ఎక్కడం అనేది సామాన్య పిల్లలకైతే అదో కల. అలాంటి ఓ నిరుపేద పిల్లాడి చుట్టూ సినిమా నడుస్తుంది. ఆ పిల్లవాడు మరికొన్ని రోజుల్లో చనిపోతాడని తెలిస్తే.. తండ్రికి గుండెలు పిండేంత బాధ. తండ్రి పాత్రలో సముద్రఖని జీవించాడు. టైటిల్‌కు తగ్గట్టుగానే సినిమా ఉంది. కానీ కొన్ని అనవసరమైన సన్నివేశాలు విసుగ్గా ఉంటాయి. కానీ తండ్రీ కొడుకుల చుట్టూ బలమైన భావోద్వేగాలు అల్లి, ప్రేక్షకుడ్ని కూడా విమానంలో ఎమోషనల్ జర్నీ చేయించాడు. ఇటువంటి సినిమాలు కుటుంబ సభ్యులను దగ్గర చేస్తాయి.

పిల్లల మానసిక ఎదుగుదల, సామాజిక అభివృద్ధిని కాంక్షిస్తూ వచ్చే సినిమాలు చాలా తక్కువ. ఇతర భాషల్లో జరుగుతున్న ప్రయత్నం మన దగ్గర లేదు. పిల్లలే కీలకమైన కొన్ని పాత సినిమాలు మనకు లేకపోలేదు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, కృష్ణ, శోభన్‌బాబు నటించిన పిల్లల సినిమాలు ఉన్నాయి. వాటిలో పిల్లలే కీలకంగా కథను నడిపించారు. అప్పట్లో అవి విజయం సాధించాయి.

మంచి సినిమాలు పిల్లలకు గొప్ప నైతిక పాఠాలను నేర్పుతాయి. కానీ తెలుగులో వస్తున్న ఫాస్ట్‌కల్చర్, క్రైమ్ సినిమాలు పిల్లలను నేరపూరిత ఆలోచనలు ప్రేరేపించేలా, చెడు మార్గంలో నడించేలా ఉంటున్నాయి. అలా అని పిల్లలను సినిమాలు చూడకుండా ఉంచలేము. పిల్లల ఊహాశక్తిని పెంచటానికి, వికాసానికి దోహదపడడానికి సినిమా ఒక శక్తివంతమైన మాధ్యమం. కాబట్టి పిల్లలు చూడదగ్గ, ఫ్రాంచైజ్, యానిమేషన్ సినిమాలు ఎంచుకుని తల్లిదండ్రులు చూపించాలి.

ఇంగ్లీషు సినిమాలు ఈ మధ్యకాలంలో బాగా వస్తున్నాయి. అవి విజ్ఞానం, సమాచారం అందిస్తున్నాయి. 2003లో విడుదలైన ఫ్రాంచైజ్ 'ఫైండింగ్ నెమో' అనేది పేరెంటింగ్ అనే కాన్సెప్ట్ చుట్టూ తిరిగే కథ. తల్లిదండ్రుల మాటలు వినడం మంచిదని, వినకపోతే ప్రమాదాలు చుట్టుముడతాయని చెప్పే నీతికథ. ఐదు, పది ఏళ్ల మధ్య పిల్లలు ప్రతికూల పరిస్థితుల్లో కూడా ధైర్యంగా ఉండాలని నేర్పుతుంది. దీనికి ప్రపంచస్థాయిలో అవార్డులు వచ్చాయి.

ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్, ది లయన్ కింగ్, స్నో వైట్ అండ్ ది సెవెన్ డ్వార్ఫ్స్, విల్లీ వోంకా అండ్ ది చాక్లెట్ ఫ్యాక్టరీ, ది ఇన్‌క్రెడిబుల్స్, టాయ్ స్టోరీ-2 వంటి చాలా చిత్రాలు పిల్లలను అద్భుతంగా అలరిస్తాయి. పిల్లల భావాలకు తగ్గట్టుగా, వయస్సుకు తగ్గట్టుగా మాటలూ ఉంటాయి. లయన్ కింగ్‌లో 'సింబా' పాత్రను పిల్లలు బాగా ఇష్టపడతారు. బాల్యం నుంచి అతను ఎదగడం, ఇబ్బందులను ఎదుర్కోవడం, అనేది పిల్లల్లో ప్రేమ, స్నేహం ప్రాముఖ్యతను బోధిస్తుంది. చివరగా, పిల్లలు చిన్న చిన్న భయాలను తొలగించుకోవాలని చెబుతోంది. ఇటువంటి సినిమాలు పిల్లలతో పాటు పెద్దలు కూడా ఆసక్తిగా చూస్తున్నారు. ఇటువంటి జీవిత పాఠాలను నేర్పే సినిమాలు చూసినప్పుడు ఇంట్లో చర్చ జరుగుతుంది. అప్పుడు పిల్లలు జీవన నైపుణ్యాలు పెంచుకునేందుకు సిద్ధంగా ఉంటారు. ఇలాంటి కథాకథనాలతో తెలుగు దర్శక నిర్మాతలు భవిష్యత్తులోనైనా పిల్లల సినిమాలు తీయాలని కోరుకుందాం.

సాత్విక్, చిరాగ్ నయా చరిత్ర

- బిడబ్ల్యూఎఫ్ సూపర్-1000 టైటిల్ కైవసం
- ఈ ఘనత సాధించిన తొలి భారత జోడీ

జకర్తా (ఇండోనేషియా) : జకర్తాలో సరికొత్త చరిత్ర సృష్టించబడింది. సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ భారత బ్యాడ్మింటన్‌కు మరో చారిత్రక టైటిల్ విజయాన్ని అందించింది. కెరీర్‌లో తొలిసారి సూపర్-1000 ఫైనల్స్‌కు చేరుకున్న భారత మెన్స్ డబుల్స్ స్టార్స్.. టైటిల్ పోరులో ప్రపంచ చాంపియన్లు, మలేషియా స్టార్స్ అరోన్ చియ, సో వీ యిక్‌లపై వరుస గేముల్లోనే గెలుపొంది అదరగొట్టారు. 43 నిమిషాల మెగా ఫైనల్లో మలేషియా జోడీపై 21-17, 21-18తో గెలుపొందిన సాత్విక్, చిరాగ్ జోడీ ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్ మెన్స్ డబుల్స్ చాంపియన్స్‌గా అవతరించి, చారిత్రక విజయం నమోదు చేశారు. బిడబ్ల్యూఎఫ్ సూపర్ 300 (సయ్యద్ మోడి), సూపర్ 500 (థాయ్‌లాండ్, ఇండియా ఓపెన్), సూపర్ 750 (ఫ్రెంచ్ ఓపెన్) సహా సూపర్ 1000 (ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్) టైటిళ్లు సాధించిన తొలి భారత షట్లర్లుగా సాత్విక్, చిరాగ్ సరికొత్త చరిత్ర లిఖించారు. ఆసియా చాంపియన్స్‌గా కొనసాగుతున్న సాత్విక్, చిరాగ్ జోడీ.. కామెన్‌వెల్త్ గేమ్స్ పసిడి, థామస్ కప్ స్వర్ణం సహా ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో కాంస్య పతకం సైతం సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

భారత బ్యాడ్మింటన్‌లో మరో మైలురాయి. డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ కెరీర్ తొలి సూపర్-1000 టైటిల్‌తో నయా చరిత్ర సృష్టించింది. టైటిల్ పోరులో ప్రపంచ చాంపియన్లు చియ, యిక్‌లపై గెలుపొందిన సాత్విక్, చిరాగ్.. సూపర్ 1000 టైటిల్ సాధించిన భారత తొలి డబుల్స్ జోడీగా రికార్డు సృష్టించారు.

వరుస గేముల్లోనే..

సాత్విక్, చిరాగ్‌లకు తొలి సూపర్ 1000 టైటిల్. ప్రత్యర్థి ప్రపంచ చాంపియన్స్, రెండో సీడ్ అరోన్ చియ, సో వీ యిక్‌లు. మలేషియా జోడీపై ముఖాముఖి రికార్డు 0-8తో మరీ పేలవం. ఈ పరిస్థితుల్లో సహజంగానే సాత్విక్, చిరాగ్‌లు టైటిల్ పోరులో అండర్‌డాగ్‌గా బరిలో నిలిచారు. తొలి గేమ్ ఆరంభంలో తడబాటుకు గురైన సాత్విక్, చిరాగ్ విరామ సమయానికి పుంజుకున్నారు. 11-9తో ఆధిక్యంలో కొనసాగారు. ద్వితీయార్ధంలోనూ సాత్విక్, చిరాగ్‌లకు ఎదురులేకుండా పోయింది. మలేషియా స్టార్స్‌కు చెక్ పెట్టిన మనోళ్లు వరుసగా పాయింట్లు సాధిస్తూ ఆధిక్యంలో నిలిచారు. 21-17తో తొలి గేమ్‌ను గెల్చుకున్నారు. ఆరంభంలో 3-7తో నాలుగు పాయింట్ల వెనుకంజలో నిలిచినా.. వరుసగా ఆరు పాయింట్లు సాధించి ఆధిక్యంలోకి దూసుకెళ్లిన సాత్విక్, చిరాగ్ అదే దూకుడు తర్వాత కొనసాగించారు. ఇక రెండో గేమ్‌లో ఆరంభంలో మలేషియా జోడీ కాస్త వెనుకంజ వేసింది. కానీ తొలి గేమ్‌లో సాత్విక్, చిరాగ్ తరహాలో చియ, యిక్‌లు పుంజుకోలేదు. 11-7తో విరామ సమయానికి ఆధక్యం సాధించిన సాత్విక్, చిరాగ్.. ఆ తర్వాత పట్టు సాధించారు. 21-18తో రెండో గేమ్‌తో పాటు చారిత్రక సూపర్ 1000 టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. 2017 నుంచి అంతర్జాతీయ సర్క్యూట్‌లో చియ, యిక్‌లపై సాత్విక్, చిరాగ్‌లకు ఇదే తొలి విజయం కావటం గమనార్హం.

సెమీస్‌లో తెలుగు టాలన్స్

గోల్డెన్ ఈగల్స్‌పై మెరుపు విజయం

ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్

జైపూర్ : ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పీహెచ్‌ఎల్)లో సిక్సర్ బాదిన తెలుగు టాలన్స్ గ్రూప్ దశలో మరో రెండు మ్యాచులు మిగిలి ఉండగానే సెమీఫైనల్లో అడుగుపెట్టింది. ఆదివారం జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ ఈగల్స్ ఉత్తరప్రదేశ్‌పై తెలుగు టాలన్స్ 26-25తో ఉత్కంఠ విజయం సాధించింది. ప్రథమార్థంలో 14-14తో ఇరు జట్ల సమవుజ్జీలు నిలిచినా.. ద్వితీయార్థం ఉత్కంఠ రేపింది. 18-18, 20-20, 22-22తో ఆఖరు క్షణం వరకు నువ్వా నేనా అన్నట్టు సాగిన మ్యాచ్‌లో తెలుగు టాలన్స్ పైచేయి సాధించింది. ఒక్క గోల్ తేడాతో గోల్డెన్ ఈగల్స్‌ను ఓడించి పీహెచ్‌ఎల్‌లో సెమీస్‌కు చేరుకున్న రెండో జట్టుగా నిలిచింది. టాలన్స్ తరపున దేవిందర్ సింగ్ భుల్లార్ మెరువగా, గోల్డెన్ ఈగల్స్‌ను సుఖ్‌వీర్ సింగ్ రేసులో నిలిపాడు. సీజన్లో గోల్డెన్ ఈగల్స్‌కు ఇది ఐదో పరాజయం కాగా, తెలుగు టాలన్స్‌కు ఇది వరుసగా నాల్గో, ఓవరాల్‌గా ఆరో విజయం కావటం విశేషం.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

ప్రభుత్వాలను మేలుకొల్పేందుకే పాదయాత్ర

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -చింతూరు, అల్లూరి సీతారామరాజు జిల్లా

ప్రభుత్వాలను మేలుకొల్పేందుకే పోరుకేక మహాపాదయాత్ర చేపడుతున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు తెలిపారు. అల్లూరు సీతారామరాజు జిల్లా చింతూరు పార్టీ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహా పాదయాత్ర ఈ నెల 20న నెల్లిపాక నుంచి ప్రారంభమవుతుందన్నారు. విజయవాడ వరకు సాగుతుందని తెలిపారు. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ నిర్వాసితులను నిండా ముంచుతున్న జగన్, మోడీ ప్రభుత్వాల విధానాలపై నిలదీసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పునరావాసానికి ప్రభుత్వాలు పరిహార నిధులను కేటాయించకుండా ప్రాజెక్టును నిర్మిస్తూ ఏటా నిర్వాసితుల బ్రతుకులను చిద్రం చేస్తున్నాయని విమర్శించారు. 45.15 కాంటూరు పేరుతో విభజిస్తున్న గ్రామాలన్నీ 38 కాంటూరులో మునిగిపోతున్నాయని తెలిపారు. రాడార్ సర్వే కూడా తప్పుల తడకగా ఉందన్నారు. 2022 వరదలను ప్రామాణికంగా తీసుకొని అన్ని గ్రామాల సర్వే కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, నాయకులు మర్లపాటి నాగేశ్వరరావు, కుంజా సీతారామయ్య, ఎర్రంశెట్టి శ్రీనివాస్, పల్లపు వెంకట్, సీసం సురేష్ పాల్గొన్నారు.

నిద్రిస్తున్న దంపతులకు నిప్పంటించాడు

- భర్త మృతి, భార్య పరిస్థితి విషమం
- తాగొద్దని మందలించినందుకు ఘాతుకం

ప్రజాశక్తి - తాడిపత్రి రూరల్

మద్యానికి బానిసైన ఓ వ్యక్తిని తాగొద్దని మందలించిన దంపతులపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన అనంతపురం జిల్లా తాడిపత్రి రూరల్ పరిధిలోని చుక్కలూరు పారిశ్రామికవాడలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. భర్త మృతి చెందగా..భార్య పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పారిశ్రామిక వాడలోని శ్రీనిధి నల్లబండల పాలిష్ పరిశ్రమలో నల్లపురెడ్డి, సరస్వతి దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇదే పరిశ్రమలో పనిచేసే రమేష్‌రెడ్డి నల్లపురెడ్డికి బంధువు. రమేష్‌రెడ్డి నిత్యం తాగి వచ్చి గొడవ చేస్తూ ఉండేవాడు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం ఆయనను మందలించాడు. దీంతో నల్లపురెడ్డిపై రమేష్‌రెడ్డి కక్ష పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి పరిశ్రమ ఆవరణంలో నిద్రిస్తున్న నల్లపురెడ్డి, ఆయన భార్య సరస్వతిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో దంపతులిరువురూ తీవ్రంగా గాయపడ్డారు. దంపతులతో పాటు పక్కనే నిద్రిస్తున్న మరో చిన్నారి పూజితకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వారిని అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నల్లపురెడ్డి మృతి చెందారు. సరస్వతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సినీ కొరియోగ్రాఫర్ రాకేశ్ మాస్టర్ కన్నుమూత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ తెలుగు సినీ కొరియోగ్రాఫర్ రాకేశ్ మాస్టర్ (53) ఆదివారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. వారం రోజుల క్రితం వైజాగ్‌లో షూటింగ్ ముగించుకుని హైదరాబాద్ వచ్చిన ఆయన అనారోగ్యం బారినపడ్డారు. ఆదివారం ఉదయం రక్త విరోచనాలు కావడంతో ఆయన పరిస్థితి పూర్తిగా విషమించింది. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆయన్ను సికాంద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. డయాబెటిక్ పేషెంట్ కావడం, సివియర్ మెటబాలిక్ ఎసిడోసిస్ కావడంతో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూరయ్యి సాయంత్రం ఐదు గంటలకు మృతి చెందారు. ఈ విషయాన్ని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజారావు ధృవీకరించారు. 'ఆట', 'ఢీ' లాంటి డ్యాన్స్ రియాల్టీషోల ద్వారా కెరీర్‌ను మొదలు పెట్టిన ఆయన ఎన్నో విజయవంతమైన పాటలకు నృత్యాలు సమకూర్చారు. దాదాపు 1500లకు పైగా సినిమాలకు పనిచేశారు. గత కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా తరచూ ఇంటర్వ్యూలు ఇచ్చేవారు. పలు యూట్యూబ్ ఛానళ్లకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఇటీవిలో ప్రసారమయ్యే 'జబర్దస్త్' షోలోనూ పలు ఎపిసోడ్స్‌లో నటించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలుగు ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న టాప్ కొరియోగ్రాఫర్ అయిన శేఖర్ మాస్టర్‌తో సహా పలువురు డ్యాన్స్ మాస్టర్లు రాకేశ్ మాస్టర్‌కు శిష్యులే.

పేదల జోలికొస్తే ఖబడ్దార్..

- భూపోరాటం నుంచి వెనక్కి తగ్గం
- బిజెపిపై పోరులో కెసిఆర్ సర్కారుకు తోడ్పాటు
- గుడిసెలపైకి బుల్డోజర్లు పంపితే ఊరుకోం..
- మహబూబాబాద్ బస్సుయాత్ర సభలో బృందాకరత్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భూపోరాటం నుంచి వెనక్కి తగ్గబోమని, పేదల జోలికొస్తే ఊరుకోమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ స్పష్టం చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన బస్సు యాత్ర ప్రారంభ బహిరంగసభకు ఆమె హాజరై మాట్లాడారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కును దేశ పౌరులందరికీ ప్రసాదించిందన్నారు. జీవించే హక్కు కల్పించడమంటే పౌరుడి రక్షణకు నీడ కల్పించడమని వివరించారు.. నీడలేని పేదలు గుడిసెలేసుకుంటే దాడులెందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. మహబూబాబాద్ జిల్లాలో 40 శాతం గిరిజనులున్నారన్నారు. వీరంతా పేదరికంలో ఉన్నారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో పేదలు గుడిసెలు వేసుకుంటే పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళలపై దాడులు చేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు కోసం మహిళలంతా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలంతా భూపోరాటంలో ఐక్యంగా పాల్గొని ఇళ్ల స్థలాలను సాధించాలన్నారు. మీ పోరాటానికి అండగా ఉంటామని స్పష్టంచేశారు.

బిజెపి విధానాలను తిప్పికొడతాం..

కేంద్రంలో ప్రధాని మోడీ కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నారని బృందాకరత్ విమర్శించారు. మోడీ విధానాలతో దేశంలో లౌకికవాదం ప్రమాదంలో పడిందని తెలిపారు. మోడీ 75 ఏళ్ల స్వాతంత్ర్య ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అమృతోత్సవ్ కార్యక్రమం అంటే ఏమిటో దేశ ప్రజలకు ఎవరికీ తెలియదన్నారు. బిజెపి పాలనలో పెట్టుబడిదారుని ఒక్కరోజు ఆదాయం రూ.1,216 కోట్లు ఉంటుంటే.. ఒక గిరిజన మహిళకు రోజు కూలి రూ.250 కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ బిజెపి నేతలు కొత్త నినాదాన్ని తెచ్చారని, కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి సర్కార్ ఉంటే డబుల్ ఇంజన్ సర్కార్ అని నిర్వచిస్తున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో సిఎం యోగి బుల్డోజర్ పేదల ఛాతిని తొక్కుతూ పోతోందన్నారు.

ఎర్రజెండా ఊరుకోదు..

బిజెపిపై పోరాడుతామని సిఎం కెసిఆర్ చెబుతున్నారని, ఇందుకు మన తోడ్పాటు ఉంటుందని బృందాకరత్ తెలిపారు. కానీ ఇక్కడ కూడా పేదలపై బుల్డోజర్ నడిపిస్తే ఎర్రజెండా ఊరుకోదన్నారు. ఈ భూ పోరాటం విజయవంతమయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. మహబూబాబాద్‌లో భూపోరాటం చేస్తున్న పేద మహిళలపై కలెక్టర్ దాడులు చేయించారని, వారి ప్రయత్నాలు ఫలించవని, ఎర్రజెండా నేతృత్వంలో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

మీ అబ్బ సొత్తా..?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల నిధులు ఇచ్చినట్టు చెబుతున్నారని, మీ అబ్బ సొత్తు ఇస్తున్నారా అని కిషన్‌రెడ్డిని బృందాకరత్ ప్రశ్నించారు. ప్రజలు చెల్లించే పన్నుల నుంచే రాష్ట్రాలకు నిధులను కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. అందులోనూ రాష్ట్రాలకు అన్యాయమే జరుగుతోందని విమర్శించారు. మహబూబాబాద్ పట్టణంలో పోలీసుల దాడిలో గాయపడ్డ మహిళలను ఆమె పరామర్శించారు. వారు చేస్తున్న పోరాటాన్ని అభినందించారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య, అధ్యక్షత వహించిన సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ సభలో బస్సు జాత బృందం సభ్యులు టి సాగర్, ఆర్ వెంకట్రాములు, మల్లు లక్ష్మీ, వంగూరు రాములు, టి స్కైలాబ్‌బాబు, పైళ్ల ఆశయ్య, కోట రమేష్, రాష్ట్ర నాయకులు డిజి నర్సింగరావు, పాలడుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలపై 20 నుంచి మహా పాదయాత్ర

- నెల్లిపాకలో భారీ బహిరంగ సభ
- హాజరు కానున్న విజూ కృష్ణన్ : మంతెన సీతారాం

ప్రజాశక్తి- ఎటపాక, అల్లూరి సీతారామరాజు జిల్లా

పోలవరం నిర్వాసితుల పోరుకేక పేరుతో చేపట్టే మహా పాదయాత్ర ఈ నెల 20న ఎటపాక మండలం నెల్లిపాక సెంటర్‌లో ఉదయం పది గంటలకు ప్రారంభం అవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం తెలిపారు. ఈ మహా పాదయాత్ర ప్రారంభ సందర్భంగా నెల్లిపాకలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభనుద్దేశించి అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు విజూ కృష్ణన్ ప్రసంగిస్తారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, వి.వెంకటేశ్వర్లు, రంపచోడవరం, ఏలూరు పార్టీ నాయకులు పాల్గొంటారని చెప్పారు. వివిధ పార్టీల స్థానిక నాయకులు, గిరిజన, ప్రజాసంఘాల నాయకులను ఈ సభకు ఆహ్వానించామన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నాయకత్వంలో రెండు జిల్లాల ప్రధాన నాయకత్వం, జిల్లా, మండల కమిటీ నాయకులు వలంటీర్లుగా వందల సంఖ్యలో 15 రోజులపాటు పాదయాత్రలో పాల్గొంటారని తెలిపారు. సభ అనంతరం పాదయాత్ర నెల్లిపాకలో ప్రారంభమై బుట్టాయిగూడెం, సీతాపురం, తోటపల్లి, గన్నవరం, గౌరిదేవిపేట, నందిగామ మీదుగా మొదటి రోజు సాగుతుందని వివరించారు. ఈ ప్రారంభ సభలో పోలవరం నిర్వాసితులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు. డప్పుల వాయిద్యాలు, పాటలు, నృత్యాలు తదితర ప్రదర్శనలు ఉంటాయన్నారు. వారం రోజులపాటు రంపచోడవరం నియోజకవర్గంలోని ఎటపాక, కూనవరం, చింతూరు, విఆర్.పురం మండలాల గుండా పాదయాత్ర సాగుతుందన్నారు. 26న కూనవరం నుంచి ఏలూరు జిల్లా రుద్రంకోటలో ప్రవేశిస్తుందని తెలిపారు. 27వ తేదీ నుంచి ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల మీదుగా జులై నాలుగున విజయవాడ చేరుతుందని వివరించారు. అదే రోజు విజయవాడలో మహాధర్నాతో పాదయాత్ర ముగుస్తుందని తెలిపారు.

ఎన్‌ఎస్‌ఎలోకి జమకాని నిధులు

- శాఖాధిపతుల నుంచి వరుస లేఖలు
- పనులు ఆగిపోతున్నాయంటూ ఆందోళన

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో ఒక పథకానికి వ్యయం చేయాల్సిన నిధులను వేరొక కార్యక్రమానికి ఖర్చు చేయడం వల్ల అనుకున్న పథకాలు ముందుకు సాగడం లేదన్న విమర్శలు సీనియర్ అధికారుల నుంచే వ్యక్తమవుతున్నాయి. తమతమ నిధులను విడుదల చేయాలంటూ పలు శాఖల నుంచి ఆర్థికశాఖకు వస్తున్న లేఖలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. సాధారణంగా రాష్ట్రంలో కొన్ని పథకాలకు రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో పెట్టిన నిధుల ద్వారా ఖర్చు చేస్తారు. మరికొన్ని పథకాలకు కేంద్రం ఇచ్చిన నిధులకు రాష్ట్రం కొంత వాటా నిధులను జమచేసి అమలు చేయాల్సి ఉంటుంది. ఆయా నిధులను సక్రమంగా ఖర్చు చేసిన సమయంలో ఆయా పథకాలు సజావుగా ముందుకు సాగుతాయి. అయితే రాష్ట్రంలో మాత్రం నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖ, ఆర్థిక ప్రణాళికాశాఖ పేరుతో కేటాయించిన నిధులు, గృహ నిర్మాణం వంటి శాఖల నిధులు ఎక్కువగా దారి మళ్లుతున్నట్లు ఉన్నతాధికారులు అంగీకరిస్తున్నారు. ఇక కేంద్ర నిధులతో అమలు చేయాల్సిన పథకాలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నాయి. పలు పథకాలకు సంబంధించి కేంద్రం నుంచి వచ్చిన నిధులకు రాష్ట్రం కొంత శాతం వాటా నిధులను జమ చేయాల్సి ఉంటుంది. ఒక్కో పథకానికి ఒక్కో ఖాతాను (సింగిల్ నోడల్ అక్కౌంట్)ను బ్యాంకులో తెరిచి ఈ ఖాతాలోనే నిధులను జమ చేయాలన్నది నిబంధన. అయితే అనేక పథకాలకు సంబంధించిన నిధులను ఎస్‌ఎన్‌ఏ ఖాతాల్లోకి ఆర్థికశాఖ జమ చేయడం లేదని అనేక శాఖల అధికారులు వాపోతున్నారు. ఇప్పటికీ తాము వ్యయం చేయాల్సిన నిధులు రాకపోవడంతో అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధులను సింగిల్ నోడల్ ఖాతాలోకి జమ చేస్తే తప్ప ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేమని వారు ఆర్థికశాఖకు విన్నవించుకుంటున్నారు. దీనివల్ల తమపై వత్తిడి కూడా పెరుగుతోందని వారు అంటున్నారు. ఇదే విషయాన్ని అనేక పర్యాయాలు ఆర్థికశాఖకు విన్నవించుకున్నామని, అయినా నిధుల విడుదల, ఎస్‌ఎన్‌ఎలో జమ చేసే ప్రక్రియలో జాప్యం నెలకొంటోందని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారి ఒకరు వివరించారు.

మాజీ ఎమ్మెల్యే తాడ్డి కన్నుమూత

ప్రజాశక్తి-గజపతినగరం (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడు (89) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖలోని అపోలో ఆస్పత్రిలో ఆదివారం తుది శ్వాస విడిచారు. మెంటాడ మండలం చల్లపేట గ్రామానికి చెందిన సన్యాసినాయుడు 1934 జూన్ 21న జన్మించారు. 1959లో సోషలిస్ట్ పార్టీ తరపున అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1962లో కాంగ్రెస్ నుంచి రెండోసారి గెలుపొందారు. సమితి ప్రెసిడెంట్‌గా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, నీటి పారుదల బోర్డు చైర్మన్‌గా, ఆలిండియా జ్యూట్ డైరెక్టర్‌గా పదవులు చేపట్టి సేవలు అందించారు. సన్యాసినాయుడు వాక్చాతుర్యానికి నెహ్రూ, రాజీవ్ గాంధీ, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి ఎంతో మంది ప్రముఖులు ముగ్దులై ప్రత్యేక అభిమానం చూపించేవారు. ఆయనను ఇక్కడి రైతులు ఆత్మబంధువుగా పిలుచుకునేవారు. నీటిపారుదల బోర్డు చైర్మన్‌గా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిని తీసుకొచ్చి మెంటాడ మండలంలో ఆంధ్ర ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి బీజం వేశారు. గుర్లగెడ్డ ప్రాజెక్టుకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారు. సన్యాసినాయుడు మరణంతో గజపతినగరం నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అభిమానుల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని పార్థీవ దేహాన్ని గజపతినగరంలోని స్వగృహం వద్ద సోమవారం ఉదయం ఉంచనున్నారు. అనంతరం స్వగ్రామం మెంటాడ మండలం చల్లపేటలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కటుంబ సభ్యులు తెలిపారు.

వడదెబ్బతో ఇద్దరి మృతి

- విశాఖలో క్రికెట్ ఆడుతూ న్యాయవాది
- పల్నాడులో రైతు దుర్మరణం

ప్రజాశక్తి- లీగల్ విలేకరి, విశాఖపట్నం

విశాఖపట్నం న్యాయవాదుల సంఘం నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం క్రికెట్ ఆడుతూ విశాఖపట్నం బి.టీం కెప్టెన్ మణికంఠనాయుడు మృతి చెందారు. విశాఖలోని హిందుస్థాన్ జింక్ ఆట స్థలంలో ఆదివారం టోర్నమెంట్ నిర్వహించారు. విశాఖపట్నం న్యాయవాదుల సంఘం బి.టీం తరపున కెప్టెన్‌గా ఆడుతున్న మణికంఠ అకస్మాత్తుగా కింద పడిపోయారు. తోటి క్రీడాకారులు వెంటనే ఆస్పత్రికి తరలించగా ఎండవేడిమికి తాళలేక వడదెబ్బతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మణికంఠ మృతి విశాఖ బార్ అసోసియేషన్‌కు తీరనిలోటని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, కోశాధికారి సిహెచ్.భాస్కరరావు క్రీడా సాంస్కృతిక సెక్రటరీ పి.శైలజ పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

పల్నాడు జిల్లా క్రోసూరు మండల కేంద్రానికి చెందిన రైతు మర్రి పాపిరెడ్డి (57) తన గేదెలతను తోలుకుని పొలానికి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి తిరిగివచ్చిన కొద్దిసేపటికి కుప్పకూలిపోయి మరణించారు. ఎండ తీవ్రత, వేడిగాలులకు తట్టుకోలేక వడదెబ్బతో మృతిచెందారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో నారాయణ రికార్డ్..!

ప్రజాశక్తి - హైదరాబాద్

జెఇఇ అడ్వాన్స్‌డ్ 2023లో బాలికల విభాగంలో ఆలిండియా 1వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నట్లు నారాయణ గ్రూప్ వెల్లడించింది. తమ విద్యార్థిని ఎన్ నాగభవ్యశ్రీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను సాధించిందని తెలిపింది. ఆలిండియా టాప్ 20లో 5 ర్యాంక్‌లు పొందామని నారాయణ గ్రూప్ డైరెక్టర్స్ పి సిందూర నారాయణ, పి శరణి నారాయణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ కేటగిరీలో 100లోపు 29 ర్యాంక్‌లతో తమ సంస్థ లీడర్‌గా నిలిచిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పరీక్షకు 1.80 లక్షల మంది పోటీపడగా.. నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని తెలిపారు. అన్ని కేటగిరీల్లో 11 లోపు 15 ర్యాంక్‌లు సాధించినట్లు వెల్లడించారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడే జెఇఇ-అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానం, ఆన్‌లైన్ ప్రక్రియలో నిర్వహించినప్పటికీ నారాయణ వినూత్నంగా రూపొందించిన ప్రణాళిక, వారాంతపు టాపిక్‌వైజ్ ప్రోగ్రామ్‌లు, ఆన్‌లైన్‌కు అనుకూలంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ వల్లే తమ విద్యార్థులు మెరుగైన ప్రగతిని కనబర్చారని తెలిపారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా మైక్రోషెడ్యూల్స్, వీక్లీ టెస్ట్‌ల నిర్వహణలో నిరంతరం మార్పులు చేసుకుంటూ ఇంతటి ఘన విజయాన్ని సాధించామని సింధూర నారాయణ, శరణి నారాయణ తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి వారు అభినందనలు తెలిపారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో శ్రీచైతన్య విజయపరంపర

- 100లోపు 32 ర్యాంకులు

ప్రజాశక్తి - హైదరాబాద్

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో శ్రీచైతన్య విద్యార్థులు విజయపరంపరను కొనసాగించారు. ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంక్‌ను తమ విద్యార్థి వావిలాల చిద్విలాస్ రెడ్డి, రెండో ర్యాంక్‌ను రమేష్ సూర్యతేజ సాధించారని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్, ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్, డైరెక్టర్ సుష్మ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కర్ల రిషి 3వ ర్యాంక్, రాఘవ్ గోయల్(4), బి అభినవ్ చౌదరి (7) ర్యాంక్‌లను పొందారని తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 10 లోపు 5 ర్యాంక్‌లు తెలుగు రాష్ట్రాల్లో మరే ఇతర విద్యాసంస్థకూ రాలేదన్నారు. టాప్ 100 లోపు 32 ర్యాంకులు, టాప్ 1000 లోపు 181 ర్యాంకులు తమ విద్యార్థులు పొందారని వెల్లడించారు. ఈసారి ఐఐటిల్లో మొదటి వరుసతో పాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా శ్రీచైతన్యదేనని పేర్కొన్నారు. దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామనడానికి తమ ఫలితాలే నిదర్శనమన్నారు. ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బిఎస్ రావు అభినందించారు.

కాంటెక్ ఎక్స్‌పో ముగింపులో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

నిర్మాణరంగాన్ని కాపాడుకోవాలి

- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ, విశాఖ

లక్షలాది మందికి ఉపాధినిచ్చే నిర్మాణ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం సెంటర్ ఆధ్వర్యాన ఎంవిపి కాలనీలోని గాదిరాజు ప్యాలస్‌లో మూడ్రోజుల నుంచి నిర్వహిస్తున్న కాంటెక్ ఎక్స్‌పో -2023 ఆదివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి బూడి ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుతం నిర్మాణ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిందని, దీన్ని సమర్ధవంతంగా అందిపుచ్చుకొని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎంతో మందికి ఈ రంగం ఉపాధిని, ఆసరాను ఇస్తోందని తెలిపారు. మూడేళ్ల క్రితం కరోనాతో కుదేలైన నిర్మాణ రంగం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, వినియోగదారులకు నిర్ణీత సమయానికే నిర్మాణాలను అందిస్తే మంచి పేరు రావడమే కాకుండా వ్యాపారాభివృద్ధీ జరుగుతుందని పేర్కొన్నారు.

బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాజీ ప్రెసిడెంట్ సిహెచ్ రామకోటయ్య మాట్లాడుతూ ఈ మూడు రోజులూ నిర్మాణ రంగ ప్రముఖులంతా ఒక చోట చేరి తమ సమస్యలపై చర్చించామన్నారు. తమ సమస్యలు, చెల్లింపులు గురించి ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని తెలిపారు. ఈ ఎక్స్ పోలో ఆధునిక యంత్ర పరికరాలు అద్భుత ఉత్పత్తులను ప్రదర్శించారని తెలిపారు.. టాటా ఐరన్ స్టీల్స్, ఆస్ట్రల్ లిమిటెడ్, వైబ్రంట్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్, మహా మాయా ఇండస్ట్రీస్, బికె స్టీల్స్, ఎస్‌ఇ కాంక్రీట్ మిక్సర్లు, అల్ట్రా టెక్, బికె టర్బో టిఎంటి ప్రెసిషన్ ప్లాస్టిక్ ఇండస్ట్రీ, సెయింట్ గో బాయిన్ గ్లాస్ ఆఫ్ ఇండియా, గ్రానిటో బెంజ్ తదితర సంస్థలు పాల్గొన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ చాప్టర్ చైర్మన్ కె వెంకటేశ్వర్లు, అసోసియేషన్ సభ్యులు కుమార్ రాజా, ఎ కాశీ విశ్వేశ్వరరావు, రవి రాజు ఎంఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. చిన్న వయసులోనే నిర్మాణ రంగంలో డాక్టరేట్ సాధించిన శ్రీకాంత్‌ను ఈ సందర్భంగా సత్కరించారు.

నివాళులర్పిస్తున్న సిఎం వైఎస్ జగన్

ఉప్పాల రాంప్రసాద్‌కు సిఎం జగన్ నివాళి

ప్రజాశక్తి-పెడన, గుడ్లవల్లేరు (కృష్ణా జిల్లా)

కృష్ణా జిల్లా పెడన మండలం కూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన ప్రముఖ వైసిపి నేత ఉప్పాల రాంప్రసాద్ (68) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. రాంప్రసాద్ కుటుంబ సభ్యులను సిఎం పరామర్శించారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా రాంప్రసాద్ పనిచేశారు. పెడన నియోజకవర్గంలో సీనియర్ రాజకీయ నాయకుడిగా టిడిపి, వైసిపిల్లో పదవులు నిర్వహించిన రాంప్రసాద్ పెడన మండలంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారు. 2014లో కైకలూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి రాంప్రసాద్ ఓటమి పాలయ్యారు. ఆయన కోడలు ఉప్పాల హారిక కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. రాంప్రసాద్ అకాల మరణం పెడన నియోజకవర్గానికి తీరని లోటని పలువురు పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, మాజీ మంత్రులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు, పేర్ని వెంకట్రామయ్య (నాని), పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు నిర్వీర్యం : ఎమ్మెల్యే నిమ్మల

ప్రజాశక్తి - పాలకొల్లు

రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయని, దీనికి కారణం పోలీస్ వ్యవస్థను సిఎం జగన్ నిర్వీర్యం చేయడమేనని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. తన కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. పోలీస్ వ్యవస్థ ఎంతగా నిర్వీర్యమైందో వారం రోజులుగా నెల్లూరు, ఏలూరు, ప్రకాశం జిల్లా, విశాఖ, పులివెందులల్లో జరిగిన హత్యలు, అఘాయిత్యాలు, యాసిడ్ దాడులే నిదర్శనమని పేర్కొన్నారు. రేపల్లెలో పదో తరగతి విద్యార్థిపై పెట్రోల్ పోసి అంటించడం దుర్మార్గమన్నారు. విశాఖలో అధికార పార్టీ ఎంపి కుటుంబానికే రక్షణ లేదంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

సభలో మాట్లాడుతున్న మోహనరావు

భూ సాగుదారులపై వేధింపులు ఆపాలి

- రికార్డులు తారుమారు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- ఎపి రైతు సంఘం, సిపిఎం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల (శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం నారాయణపురం భూ సాగుదారులపై వేధింపులు ఆపాలని, రికార్డులు ట్యాంపరింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, భవిరి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై ఎచ్చెర్ల మండలంలోని చిలకపాలెంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిలకపాలెం సెంటర్‌లో నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. ఎచ్చెర్ల మండలం చిలకపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నారాయణపురం భూములను తరతరాలుగా దళితులు, బిసిలు సాగు చేస్తూ.. పశువుల పాకలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈనెల మూడో తేదీన ఆదినారాయణ అనే రైతు పశువుల పాకను బుల్డోజర్‌తో రియల్ ఎస్టేట్ మాఫియా ధ్వంసం చేయడానికి ప్రయత్నించగా, అడ్డుకున్న రైతుపై దాడి చేశారని చెప్పారు. పోలీసులు కూడా పెత్తందారులకు మద్దతుగా నిలిచారని విమర్శించారు. ఈ భూములకు సంబంధించి ఎటువంటి ఇంజెక్షన్ ఆర్డర్లు ఉనికిలో లేదని తెలిపారు. దళితులు, బిసిలు సాగు చేస్తున్న భూములను కొంతమంది రాజకీయ నాయకుల అండతో భూస్వాములు ఆక్రమించుకోవడానికి దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ రికార్డుల్లో 171 ఎకరాల భూమి చిలకపాలెంకు చెందిన ఎస్‌సి, బిసి రైతుల సాగులో ఉన్నట్లు రెవెన్యూ అడంగల్‌లో 2012 వరకు రికార్డు ఉందని తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అడంగల్ నుంచి రైతుల పేర్లను తొలగించి, రికార్డులను తారుమారు చేసి తప్పుడు పాసు పుస్తకాలు సృష్టించారని విమర్శించారు. ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వ యంత్రాంగం దౌర్జన్యకారులకు కొమ్ము కాయడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో భూ పోరాట కమిటీ నాయకులు తోనంగి నందోడు, పుట్టా మల్లేష్, సీతారాం, బుచ్చిరాజు, పి.కైలాస్, కె.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాం.. విద్యార్థుల మనోస్థైర్యాన్ని పెంచాం

సాధారణ విద్యార్థుల్ని సైతం IIT టాపర్స్‌గా మార్చాం

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 2nd ర్యాంక్ శ్రీచైతన్య విజయవాడ జోన్-ఆంధ్రప్రదేశ్ విద్యార్థిదే!

డా॥ బి.ఎస్. రావు
ఫౌండర్-చైర్మన్

శ్రీమతి సుష్మ
అకడమిక్ డైరెక్టర్

ఆలిండియా టాప్ 10 లోపు ర్యాంకులు (ఆల్ కేటగిరీ)

All India Rank	Name	H.T. No.
1	DESHANK PRATAP SINGH	H.T. No. 232006139, DLP, SC
2	RAMESH SURYA THEJA	H.T. No.236131371,OBC- NCL
3	BONIGALA ABHISHEK	H.T. No.236063043,SC
4	SUTHAR HARSHAL	H.T. No. 231005060, (DLP),OBC
5	KUNSOTH CHANDRASHEN NAYAK	H.T. No.236159219,ST
6	N SREEVAMSHI MADHAV	H.T. No. 236132927,ST
7	NENAVATH KALYAN	H.T. No. 236130689, ST
8	KANDADI TRILOK REDDY	H.T. No.236048004,EWS
9	SUTHAR HARSH	H.T. No.232100028, DLP, OBC

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో శ్రీచైతన్య సాధించిన టాప్ ర్యాంకులు

Rank	Name	H.T. No.
101	NADIPALLI SIDDARDHA	H.T. No. 236052245
104	ADITI SINGH	H.T. No. 231003230(DLP)
105	V KRISHNA SAMEER	H.T. No. 236131335
113	PARTH AGRAWAL	H.T. No. 232065255(DLP)
118	AADITYA SHARMA	H.T. No. 237055086(DLP)
119	MALINENI DATHA RISHYANTH	H.T. No. 236057103
121	T SUBHASH RAM	H.T. No. 236064014
125	NADELLA MOHITH SAI	H.T. No. 236049137
130	TUSHAR JAI(DLP)	H.T. No. 231022076
137	ADITYA ANAND SAWANT(DLP)	H.T. No. 231092249
139	Y RAMA MANOJ KUMAR REDDY	H.T. No. 236059031
140	REUBEN LAWRENCE	H.T. No. 236054225
146	SHRAVYA KARNA	H.T. No. 236128553
150	ANIRUDDH KOMMAJOSYULA	H.T. No. 236129519
161	SAI SAKETH M	H.T. No. 236134052
163	NARULA SIMAR(DLP)	H.T. No. 232059086
173	VYSYARAJU SRIKAR NIHAL	H.T. No. 236049028
181	SAKSHAM VERMA	H.T. No. 231090350
183	DANGI YATHARTH(DLP)	H.T. No. 232101024
190	CH V SAI KOUSHIK	H.T. No. 236131290
198	P DHRUV SHIVKANT	H.T. No. 231035130
201	MARALA SAI PRAGNAAN	H.T. No. 236135284
203	B ANIRUDH SRIVATSA	H.T. No. 236133044
210	DEVANGAM KISHAN TEJA	H.T. No. 236054060
214	M PRANATHI SREEJA	H.T. No. 236053164
218	VANGURI ESHWAR	H.T. No. 236131521
225	CH RAKESH KUMAR REDDY	H.T. No. 236048395
228	VADDE SHANVITHA REDDY	H.T. No. 236056067
229	GUDURU ADARSH	H.T. No. 236050284
233	POPURI ANIRUDH	H.T. No. 236049153
234	SAMMETA AVANEESH SAI	H.T. No. 236050476
235	SHAIK ASIM SHAREEF	H.T. No. 236048077
239	SOHAM DAS(DLP)	H.T. No. 235063551
245	D V V ABHINAV TEJA	H.T. No. 236048350
258	T N KUMAR REDDY	H.T. No. 236133299
262	VAKA SRI VARSHITHA	H.T. No. 236049362
263	R HARSHA VARDHAN	H.T. No. 236053116
267	MACHARLA HARIHARA VARMA	H.T. No. 236133401
268	KOKKILIGADDA MANASWI	H.T. No. 236057019
270	KOMRELLY SNIGDHA REDDY	H.T. No. 236128289
273	MALPANI TUSHAR	H.T. No. 236131408
274	SANAPALA ANIRUDH	H.T. No. 236049657
279	THOTA RITHVIK	H.T. No. 236130136
282	BOYINA SANJANA	H.T. No. 236049495
284	P PRAMOD KUMAR REDDY	H.T. No. 236063036
285	DUDIGANI LATHIK ABHINAY	H.T. No. 236199056
292	GINJALA SRIVARDHAN	H.T. No. 236160009
297	V AJAY KUMAR REDDY	H.T. No. 236064069
302	DOLA SURYA SAI	H.T. No. 236049426
311	SARTHAK TOSHNIWAL	H.T. No. 231130057 (DLP)
330	G MAHENDRA REDDY	H.T. No. 236059056
331	T CHARAN KUMAR REDDY	H.T. No. 236152109
346	KANITHI SRI KARTHIK	H.T. No. 236049301
362	DAKSH KANSIL	H.T. No. 237021047
374	SATHVIK REDDY BHAVANAM	H.T. No. 236132069
382	KALLAKURI SREEMANTH	H.T. No. 236048082
383	PEDDINENI HARSHITH	H.T. No. 236177134
387	ETTE HASINI	H.T. No. 236057045
389	Y H NIHAR CHOWDARY	H.T. No. 236049625
391	MEDA SADVIK	H.T. No. 236128370
407	JAIN PRATYAKSH	H.T. No. 231041159
412	NAMA SRI SHASHANK	H.T. No. 236163104
421	ANNAJI SAI DHEERAJ	H.T. No. 236049744
427	NEELKANTH MISHRA	H.T. No. 232018266 (DLP)
428	C KETHAN	H.T. No. 236129758
432	GUNVEEN GILL	H.T. No. 237001076 (DLP)
435	MUDUGURU MAHEDAR REDDY	H.T. No. 236157062
447	Y V SAI RAGHU VARDHAN	H.T. No. 236133928
457	MORISETTY SAI VARSHITHA	H.T. No. 236051031
461	KAKANI SINDHURA	H.T. No. 236129446
462	M BOGADI SUSHANTH	H.T. No.236048134
474	EDUBILLI KARTHIK	H.T. No.236049414
478	P LOKESWARA REDDY	H.T. No.236048367
500	SOMA KOUSHIK	H.T. No.236132534
523	M LEKHYA REDDY	H.T. No.231048050
526	DIVI POTHUKUCHI	H.T. No.236150067
527	S MANISH KUMAR	H.T. No.236054198
528	VARALA CHARISHMA	H.T. No.236165089
533	BASWA DHANUSH SAI	H.T. No.236053059
537	JAYESH NARAYANAN	H.T. No.236129517
550	ADITHYA K ANIL	H.T. No.231037062
558	BV SAI SHARMIL KUMAR	H.T. No.236051102
559	MANOJ N H	H.T. No.231038007
566	GAMPA RESHWIK	H.T. No.236162021
572	E SAI VISHESH SHARMA	H.T. No.236132898
574	P HARSHA SAI SRINIVAS	H.T. No.236058081
583	GUNTI MURALI KRISHNA	H.T. No.236055179
590	NALI VIVEK VARDHAN	H.T. No.236053214
608	G SREE RAM CHARAN	H.T. No.236130563
630	UDTYAVATH SAI LIKHITH	H.T. No.236131195
636	DONDETI SAMHITHA	H.T. No.236187032
640	G SRIMANNADH REDDY	H.T. No.236060105
648	GAUTAM HEMANG	H.T. No.232079185(DLP)
650	JAMI RITHVIK	H.T. No.236135743
652	N AASISH VARMA	H.T. No.236151041
657	T.V.KAVISIVAKUMAR	H.T. No.231039045
660	VIPUL TEJWANI	H.T. No.231047032
665	DEVYANSH GUPTA	H.T. No.232058471 (DLP)
669	K VENKATA SAI VIVEK	H.T. No.236133400
670	S JAMEEL UR RAHAMAN	H.T. No.235007214
672	MATHI KARTHIK	H.T. No.236049577
674	MADISHETTY ADITYA NATH	H.T. No.236138026
675	PRANAV REDDY NAMGA	H.T. No.236132763
688	YERNAGULA LAVANYA VANI	H.T. No.236052178
693	VEMURI SAI LOKESH	H.T. No.236050202
695	GONA SANJANA	H.T. No.236139058
702	MONICA REDDY NAREM	H.T. No. 236129549
708	K CHANDRASHEN NAYAK	H.T. No. 236159219
711	DEGALA AMAN	H.T. No. 236130052
720	SEEMALA VARSHA	H.T. No. 236150013
734	VAASU KANSAL	H.T. No. 237022101
740	MIRYALA AVINASH KUMAR	H.T. No. 236050266
744	NRY SRIKAR ADITHYA REDDY	H.T. No. 236160073
748	PRAKHAR AGRAWAL	H.T. No. 232055422 (DLP)
754	CY SREE NARAYANA	H.T. No. 236063083
757	SANJAY RAGHAV VANGALA	H.T. No. 236130628
760	S MOHAMMED SHANAWAZ	H.T. No. 236048254
763	DASARI PARDHA SARADHI	H.T. No. 236060194
765	SUNKI NAGARJUN REDDY	H.T. No. 236048247
766	MARADANI NITIN SAI	H.T. No. 236130138

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice

ఇంతటి అద్భుత ఫలితాలను అందించిన మా విద్యార్థుల తల్లిదండ్రులు, మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి పేరు పేరునా ఇవే మా అభినందనలు

– శ్రీచైతన్య యాజమాన్యం

JEE-MAIN | JEE-ADVANCED
LONG-TERM 2024

అడ్మిషన్లు జరుగుచున్నవి

Sri Chaitanya
Scan QR Code for Website

క్లాసులు 19 జూలై 2023 నుండి ప్రారంభం

ప్రతిభావంతమైన విద్యార్థులకు ఆకర్షణీయమైన ఫీజు రాయితీ కలదు

శ్రీచైతన్య విద్యాసంస్థలు

Sri Chaitanya Educational Institutions INDIA

www.srichaitanya.net

వివరాలకు సంప్రదించండి: **HYDERABAD:** MADHAPUR - NARSINGI BOYS - 9177736808 / 9100589991 | VAISHNAVI KONDAPUR GIRLS - IPL 9177046533 | MADHAPUR BOYS - 8712600768 / 69 | BHASKAR BHAVAN: KUKATPALLI BOYS & GIRLS - 9100484443 / 9177525540 | NKT IPL: NALLAKUNTA / DD COLONY BOYS & GIRLS - 8639633187 / 9948676603 | **VIJAYAWADA:** RAMAN BHAVAN-I: GUDAVALLI BOYS & GIRLS - 9652699222 / 6305170575 / 9704065666 / 9701911666 | **VIZAG:** ASILMETTA IIT ACADEMY: ASILMETTA BOYS & GIRLS - 9908785220

Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
Sri Chaitanya Educational Institutions

NEET 2024 COACHING CENTERS

www.srichaitanyaknowledgehub.com

KUKATPALLY : 91774 44352
DILSUKHNAGAR : 91774 44326
AMEERPET : 91774 44350
HIMAYATNAGAR : 91774 44341
KONDAPUR : 95151 11428
KARKHANA : 91774 44837
VISAKHAPATNAM:
91774 44307 | 95151 11047